# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 186 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | శనివారం 27 సెప్టెంబర్ 2025





## మోదీ-పుతిన్ మధ్య అలాంటి సంభాషనేమీ జరగలేదు

- నాటో చీఫ్ వ్యాఖ్యలను ఖండించిన భారత్
- ప్రధాని మోదీ, పుతిన్ మధ్య అలాంటి చర్చలు ఏమీ జరగలేదు
- 'రష్యా నుంచి చమురు కొంటోందన్న కారణంగా భారత్‌పై ట్రంప్ విధించిన అదనపు సుంకాలు రష్యాపై పెద్ద ప్రభావాన్ని చూపుతున్నాయి.





## చాలా దేశాల్లో అవసరమైనంత శ్రామిక శక్తి లేదు

- విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్
- "గ్లోబల్ వర్క్‌ఫోర్స్ ఎక్కడ ఉండాలన్నది రాజకీయంగా చర్చనీయాంశం
- చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్‌ను కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి నెలకొంది
- హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడమే లక్ష్యం

- వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది
- పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలి
- రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉంది
- లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయమూ తగ్గుతుంది
- పైప్ లైన్ మార్గం కీలకం



**అమరావతి**

లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశం పై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయమూ తగ్గుతుందని వెల్లడించారు సీఎం చంద్రబాబు. ఇది ఉత్పత్తిదారులు, వినియోగదారులతోపాటు అందరికీ ప్రయోజనం - మిగతా3లో



## తీవ్ర అల్పపీడనం.. భారీ వర్షాలు

**అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి**

**అధికారులతో సమీక్షించిన హోం మంత్రి అనిత**

**అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్న నేపథ్యంలో, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ, ఎటువంటి అత్యవసర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తిగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా కోస్తాంధ్ర, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. సహాయక చర్యల కోసం పోలీస్, ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని హోం మంత్రి ఆదేశించారు. మత్స్యకారులు - మిగతా3లో



## 2417 మంది అమెరికా నుంచి భారత్‌కు

- "భారత ప్రభుత్వం చట్టపరమైన వలస మార్గాలను ప్రోత్సహిస్తుంది
- అక్రమ వలసలను వ్యతిరేకిస్తుంది
- అక్రమ వలసలను ప్రోత్సహించే వ్యక్తులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం"
- విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడి

## 5 నుంచి 9 ఏళ్ల వయసున్న పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికం

- రక్తంలో ట్రైగ్లిజరాయిడ్స్ అధికంగా ఉంటే, భవిష్యత్తులో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం
- జమ్మూకశ్మీర్, వెస్ట్ బెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాల పిల్లల్లో ఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం రిపోర్టు

# డయేరియా వ్యాప్తి నివారణకు చర్యలు



- అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్
- ఎక్కడైనా డయేరియా, జిఇ వంటి కేసులు వస్తే వెంటనే ఆప్రాంతాలను పూర్తిగా కంటైన్మెంట్ ఏర్పాటు
- వివిధ ఫుడ్ స్టాల్స్‌ను పూర్తిగా నిలిపివేయడంతో పాటు మంచినీటి పైపు లైన్ల లీకేజీలను పూర్తిగా నియంత్రాంచాలి

**అమరావతి**

రాష్ట్ర వ్యాప్తంగా జిఇ, డయేరియా వంటి సీజనల్ గా వచ్చే వ్యాధులు వ్యాప్తి కాకుండా జిల్లా కలెక్టర్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సీజనల్ కండిషన్స్ అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఎక్కడైనా డయేరియా, జిఇ వంటి కేసులు వస్తే వెంటనే - మిగతా3లో



## మీ ఫైటర్‌జెట్స్ వస్తే కూల్చేయడానికి సిద్ధం

- రష్యాను హెచ్చరించిన ఐరోపాదేశాలు
- తమ విమానాలు ఎస్తోనియా గగనతలంలోకి చొరబడలేదు
- నాటో మద్దతు లేకుండా కీవ్ అటువంటి ఆపరేషన్లు చేయలేదు
- నాటో కూటమి పూర్తి శక్తితో స్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఐరోపా దేశాలు రష్యాను హెచ్చరించాయి

# ఎస్కేయూ అక్రమాలపై విచారణకు కమిటీ



- విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్
- కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై కమిటీ
- వంద రోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం
- పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉంది

**అమరావతి**

అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో 2019-24 నడుమ జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై కమిటీ వేస్తామన్నారు. వంద రోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. - మిగతా3లో



## వీలైనంత త్వరలోనే అమెరికాతో ఒప్పందం

- కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడి
- పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నాయి
- ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు
- వాణిజ్య ఒప్పందంలోని వివిధ అంశాలపై భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించినట్లు వాణిజ్య శాఖ వెల్లడి

# 2417 మంది అమెరికా నుంచి భారత్‌కు

**ఇంటర్నెట్‌డెస్క్:** డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అక్రమ వలసలపై కఠిన చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనవరి నెల మొదలుకొని ఇప్పటివరకు 2,417 మంది అమెరికా నుంచి భారత్‌కు వచ్చారని శుక్రవారం విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు. వారిలో కొందరు బహిష్కరణకు గురికాగా.. మరికొందరు అక్కడ ఉండలేక తిరిగి వచ్చినవారని చెప్పారు "భారత ప్రభుత్వం చట్టపరమైన వలస మార్గాలను ప్రోత్సహిస్తుంది. అక్రమ వలసలను వ్యతిరేకిస్తుంది. ఏదైనా దేశంలో భారతీయులు ఎవరైనా చట్టపరమైన హోదా లేకుండా ఉంటే.. వారి నేపథ్యాన్ని తనిఖీ చేసి నిర్ధారించుకుంటాం. తర్వాత వారిని తిరిగి తీసుకువస్తాం. అక్రమ వలసలను ప్రోత్సహించే వ్యక్తులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం" అని జైశ్వాల్ వెల్లడించారు. అక్రమ వలసదారులపై ట్రంప్ మొదటి నుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేసిన సంగతి తెలిసిందే. చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానాల్లో వెనక్కి పంపిన సంగతి తెలిసిందే.

అమెరికా విశ్వవిద్యాలయాలకూ హెచ్-1బీ కష్టాలు..!

ఆ వ్యవహారంపై గతంలో భారత ప్రభుత్వం స్పందించిన



సంగతి తెలిసిందే. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది.

# చాలా దేశాల్లో అవసరమైనంత శ్రామిక శక్తి లేదు

**ఇంటర్నెట్‌డెస్క్:** ప్రపంచ దేశాలకు గ్లోబల్ వర్క్‌ఫోర్స్ అవసరం ఉందని.. దానినుంచి అవి తప్పించుకోలేవని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ వ్యాఖ్యానించారు. చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్‌ను కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అబ్జర్వర్ రీసెర్చి ఫౌండేషన్ నిర్వహించిన 'ఎట్ ది ఆర్ట్ ఆఫ్ డెవలప్‌మెంట్: ఎయిడ్, ట్రేడ్, అండ్ డెవలప్‌మెంట్' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. "గ్లోబల్ వర్క్‌ఫోర్స్ ఎక్కడ ఉండాలన్నది రాజకీయంగా చర్చనీయాంశం. కానీ, దానికి ప్రత్యామ్నాయం లేదు. ఆయా దేశాల్లో డిమాండ్.. అక్కడి జనాభాను చూడండి. అందుకే చాలాచోట్ల డిమాండ్‌కు తగినంత శ్రామికశక్తి లేదు. ఇది వాస్తవం. దానినుంచి మీరు తప్పించుకోలేరు. అందుకే మనం మరింత సమర్థవంతమైన, సమకాలీన శ్రామిక శక్తిని సృష్టించాలి. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ముందున్న అతిపెద్ద సవాలు ఇది.



**భారత సైన్యానికి మరింత 'తేజస్సు'**

ప్రపంచంలోని దేశాల మధ్య విభిన్నమైన వాణిజ్య ఒప్పందాలను మనం చూడబోతున్నాం. ఇతర పరిస్థితుల్లో తీసుకోలేని నిర్ణయాలను కూడా అమలుచేయడం చూడబోతున్నాం. భౌతిక, డిజిటల్ కారణాలతో నేడు వాణిజ్యం చాలా సులభమైపోయింది. మెరుగైన రోడ్లు, షిప్పింగ్, ఎన్నడూ లేనంత సరళమైన వాణిజ్య విధానాలు ఉన్నాయి" అని పేర్కొన్నారు. ప్రపంచం గత మూడు నాలుగేళ్లుగా పంపిణీ వ్యవస్థలు, ఉత్పత్తి సోర్సుల విషయంలో ఆందోళన చెందుతోందన్నారు.

# ట్రంప్‌తో పాక్ ప్రధాని షరీఫ్ రహస్య భేటీ.. ఏం చర్చించారు?

వాషింగ్టన్: దాయాది దేశం పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్.. అమెరికా పర్యటనలో ఉన్నారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో షెహబాజ్ షరీఫ్ భేటీ అయ్యారు. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో అంతర్గతంగా వీరి సమావేశం జరిగింది. ట్రంప్‌తో పాక్ ప్రధాని రహస్యంగా సమావేశమయ్యారు. మీడియాను అనుమతించలేదు. ఈ భేటీకి పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ కూడా హాజరైనట్టు తెలుస్తోంది. ఇరువురు నేతలు ఏ అంశంపై చర్చించుకున్నారనే ఆసక్తి నెలకొంది. ఇక, ట్రంప్‌తో షెహబాజ్ షరీఫ్ భేటీ కావడం ఇదే తొలిసారి. వివరాల ప్రకారం.. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పాక్ ప్రధాని షరీఫ్ అమెరికాకు వెళ్లారు. ఈ సందర్భంగా షరీఫ్‌కు ట్రంప్ స్వాగతం పలికారు. అనంతరం.. డొనాల్డ్ ట్రంప్, షహబాజ్ షరీఫ్ మధ్య సమావేశం జరిగిందని తెలుస్తోంది. ఇరువురు నేతలు రహస్యంగా భేటీ అయినట్టు తెలుస్తోంది. ఈ సమావేశంలో భాగంగా ఇరు



దేశాల మధ్య దైపాక్షిక ఒప్పందాలు, ప్రాంతీయ భద్రతపై చర్చించినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక, ఈ సమావేశంలో వారితో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ మునీర్ కూడా ఉన్నారని సమాచారం. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. అయితే, ప్రపంచ దేశాలపై ట్రంప్ వరుసగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో పాక్ ప్రధాని.. అమెరికా అధ్యక్షుడిని కలవడం గమనార్హం. మరోవైపు ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ అమెరికాలో వరుస పర్యటనలు చేసిన సంగతి తెలిసిందే. మునీర్ గతంలో జూన్, ఆగస్టు నెలల్లో అమెరికాలో పర్యటించారు. జూన్ పర్యటనలో మునీర్‌కు ట్రంప్ వైట్ హౌస్‌లో విందు ఇచ్చారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక అభివృద్ధిపై చర్చలు జరిగాయని కొన్ని మీడియా కథనాలు తెలిపాయి. ఆ తరువాత అమెరికా.. పాకిస్తాన్‌లో చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి సహాయం చేస్తామని ప్రకటించింది. అలాగే, పాకిస్తాన్‌కు ఖనిజ రంగంలో 500 మిలియన్ డాలర్ల పెట్టుబడిని కూడా అమెరికా అందించింది.

# మీ ఫైటర్‌జెట్స్ వస్తే కూల్చేయడానికి సిద్ధం

**ఇంటర్నెట్‌డెస్క్:** గగనతల సరిహద్దులను ఉల్లంఘిస్తే నాటో కూటమి పూర్తి శక్తితో స్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఐరోపా దేశాలు రష్యాను హెచ్చరించాయి తాజాగా నాటో సరిహద్దుల్లో ఉద్రిక్తతల కారణంగా మాస్కోలో బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల దౌత్యవేత్తలు రష్యా మిగ్-31 ఫైటర్‌జెట్ చొరబాట్లపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశం పూర్తిగా రహస్యంగా జరిగింది. దీని వివరాలు తెలిసిన ఓ అధికారి బ్లూమ్‌బెర్గ్ పత్రికకు వెల్లడించారు. రష్యా కమాండర్లు ఉద్దేశపూర్వకంగా ఇలాంటి ఎత్తుగడలకు పాల్పడుతున్నారన్న అభిప్రాయానికి వచ్చారు. అయితే దీనిని రష్యా అధికారులు తిరస్కరించారు. తమ విమానాలు ఎస్తోనియా గగనతలంలోకి చొరబడలేదని.. నాటో పరీక్షించే చర్యలు కావని రష్యా అధికారులు వాదించారు. ఇక పోలెండ్ గగనతలంలోకి డ్రోన్లు చొరబడటంపై స్పందిస్తూ.. అది ఓ తప్పు కారణంగా చోటు చేసుకొందని వివరణ ఇచ్చారు. అయితే ఉక్రెయిన్ దాడికి ప్రతికారంగానే క్రిమియాలో తమ చర్యలు ఉన్నాయని వారు



వెల్లడించారు. నాటో మద్దతు లేకుండా కీవ్ అటువంటి ఆపరేషన్లు చేయలేదని పేర్కొన్నారు. ఇక తాము ఐరోపా దేశాలతో పోరాడుతున్నట్లే భావిస్తున్నామన్నారు. ఈ సమావేశం జరిగిందని జర్మనీ అధికారులు ధ్రువీకరించారు. ఇక ఇటీవల క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందిస్తూ.. తమ యుద్ధవిమానాలు అంతర్జాతీయ నిబంధనలు పాటిస్తున్నాయని చెప్పారు. నాటో లోని తూర్పు ప్రాంత దేశాలు ఈ నెలలో పలుమార్లు రష్యా విమానాలు, డ్రోన్లు తమ గగనతలంలోకి వచ్చినట్లు వెల్లడించాయి. అవసరమైతే నాటో రష్యా విమానాలను కూల్చేయాలని ట్రంప్ కూడా ఇటీవల అభిప్రాయపడిన విషయం తెలిసిందే.

# అసెంబ్లీ ఎన్నికల తర్వాత జేడీయూకు భవిష్యత్తే లేదు


బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ పార్టీకి భవిష్యత్తే లేదని ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ అన్నారు. ఆ పార్టీలో బీజేపీ ఐడియాలజీతో ఉన్నవాళ్లు బీజేపీలోకి వెళ్తారని, సామాజిక న్యాయం, లౌకికవాదాన్ని విశ్వసించేవారు ఆర్జేడీలోకి వస్తారని వ్యాఖ్యానించారు. 'బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జేడీయూ పార్టీ ఉండదు. ఎందుకంటే ఆ పార్టీలో బీజేపీ ఐడియాలజీతో ఉన్నవాళ్లు బీజేపీలోకి వెళ్తారు. ఇక సామాజిక న్యాయం, లౌకికవాదాన్ని విశ్వసించే వారు మా పార్టీలోకి వస్తారు' అని వ్యాఖ్యానించారు. జేడీయూ మాజీ ఎమ్మెల్యే రేణూదేవి కుశ్వాహ ఇవాళ ఆ పార్టీకి రాజీనామా చేసి, ఆర్జేడీలో చేరారు. ఆర్జేడీ కార్యనిర్వాహక అధ్యక్షుడైన తేజస్వి యాదవ్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తేజస్వియాదవ్ మాట్లాడుతూ.. జేడీయూపై, నితీశ్ కుమార్‌పై రాష్ట్ర ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. పార్టీ క్యాడర్ కూడా నితీశ్ విధానాలతో అసంతృప్తిగా ఉందని తెలిపారు. అందుకే ఆ పార్టీ నుంచి నేతలు ఒక్కొక్కరుగా బయటికి వస్తున్నారని చెప్పారు.




## వీలైనంత త్వరలోనే అమెరికాతో ఒప్పందం


భారత్, అమెరికాలకు మేలు చేసేలా, సాధ్యమైనంత త్వరగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించింది. వాణిజ్య సమస్యలపై చర్చల కోసం అమెరికాకు వెళ్లిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నాయని.. ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు కనిపిస్తున్నట్లు పేర్కొంది. వాణిజ్య ఒప్పందంలోని వివిధ అంశాలపై భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించినట్లు వాణిజ్య శాఖ వెల్లడించింది. అగ్రరాజ్యం సైతం భారత్‌లో తమ వ్యాపార కార్యకలాపాలను మరింత పెంచుకోవాలనే ఆలోచనను వ్యక్తం చేసినట్లు తెలిపింది. భారత్‌తో టారిఫ్ చర్చలు గొప్పగా జరుగుతున్నాయని అమెరికా వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ లుట్నిక్ తెలిపారు. ఇరుదేశాలు సమష్టిగా ప్రయోజనాలను గుర్తించాయన్నారు. మరోవైపు అక్టోబరులో మలేసియా వేదికగా జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి కి ప్రధాని మోదీ, ట్రంప్ హాజరవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సదస్సుకు అనుబంధంగా జరగనున్న మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీలో వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన విషయాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దానిపై ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ ట్రంప్ తాజాగా ఫార్మా ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించారు. దీంతో పరిస్థితులు మరింత గందరగోళంగా మారాయి. అమెరికాలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15శాతం భారత్ సరఫరా చేసినవే. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, జైడస్, సన్‌ఫార్మా, గ్లాండ్ ఫార్మా వంటి సంస్థల మొత్తం ఆదాయంలో 30-50శాతం అమెరికా మార్కెట్ నుంచే లభిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లతో అమెరికా మార్కెట్‌లో ఈ ఔషధాల ధరలు రెట్టింపు కానున్నాయి.

## మోదీ-పుతిన్ మధ్య అలాంటి సంభాషణేమీ జరగలేదు




న్యూ ఢిల్లీపై ట్రంప్ విధించిన టారిఫ్‌లు రష్యాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె పేర్కొన్న విషయం తెలిసిందే. ట్రంప్ విధించిన టారిఫ్‌లతో ఇబ్బంది పడుతున్న న్యూఢిల్లీ.. రష్యా అధినేతతో ప్రధాని మోదీ మాట్లాడినట్లు తెలిపారు. ఉక్రెయిన్ విషయంలో రష్యా వ్యూహంపై మోదీ ఆరా తీసినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై భారత్ తాజాగా స్పందించింది. నాటో చీఫ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. ప్రధాని మోదీ, పుతిన్ మధ్య అలాంటి చర్చలు ఏమీ జరగలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఫోన్ సంభాషణకు సంబంధించి నాటో చీఫ్ మార్క్ రుటె చేసిన వ్యాఖ్యలు మా దృష్టికి వచ్చాయి. ఆయన చెప్పినట్టుగా మోదీ-పుతిన్ మధ్య అలాంటి చర్చలు ఏవీ జరగలేదు. ఆయన చేసిన ప్రకటన తప్పు. పూర్తిగా నిరాధారమైనవి' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. న్యూయార్క్‌లో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె మాట్లాడుతూ.. 'రష్యా నుంచి చమురు కొంటోందన్న కారణంగా భారత్‌పై ట్రంప్ విధించిన అదనపు సుంకాలు రష్యాపై పెద్ద ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ సుంకాలతో భారత్ కూడా తీవ్ర ఇబ్బంది పడుతోంది. దీంతో రష్యా అధినేతకు ఢిల్లీ నుంచి ఫోన్ వెళ్తోంది. పుతిన్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడుతున్నారు. ఉక్రెయిన్ విషయంలో రష్యా వ్యూహంపై మోదీ ఆరా తీస్తున్నారు. భవిష్యత్ వ్యూహాల గురించి అడిగి తెలుసుకుంటున్నారు' అని మార్క్ రుటె వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి.

## 5 నుంచి 9 ఏళ్ల వయసున్న పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికం




**న్యూఢిల్లీ:** దేశంలో 5 నుంచి 9 ఏళ్ల మధ్య వయసున్న మూడోవంతు పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు. జమ్మూకశ్మీర్, వెస్ట్ బెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాల పిల్లల్లో ఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం రిపోర్టులో వెల్లడైంది. బెంగాల్‌లోని 67 శాతం, సిక్కింలోని 64 శాతం, నాగాలాండ్‌లోని 55 శాతం, అస్సాంలోని 57 శాతం, జమ్మూకశ్మీర్‌లోని 50 శాతం పిల్లల్లో అత్యధిక స్థాయిలో ట్రైగ్లిజరాయిడ్స్ ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. రక్తంలో ట్రైగ్లిజరాయిడ్స్ అధికంగా ఉంటే, భవిష్యత్తులో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. కేరళ, మహారాష్ట్ర పిల్లల్లో మాత్రం అత్యల్పంగా ట్రైగ్లిజరైడ్స్ ఉన్నట్లు తేల్చారు. కేరళలో 16.6 శాతం, మహారాష్ట్రలో 19.1 శాతంగా ఉంది. స్టాటిస్‌టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వశాఖ రిలీజ్ చేసిన చిల్డ్రన్ ఇన్ ఇండియా 2025 బుక్‌లో ఈ రిపోర్టు ఇచ్చారు. చండీఘడ్‌లో జరిగిన సీఎంసీఎస్‌ఎస్‌ఓ కార్యక్రమంలో ఈ రిపోర్టును రిలీజ్ చేశారు. ప్రభుత్వ మంత్రిత్వ కార్యాలయాలు, శాఖలు సేకరించిన డేటా ద్వారా అంచనా వేశారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2019-21, నేషనల్ న్యూట్రిషన్ సర్వే 2016-18 రిపోర్టులను ప్రచురించిన తరహాలో డేటాను సేకరించారు. ప్రి మాచ్యురిటీ, తక్కువ బరువు ఉన్న పిల్లల్లో ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. అఫిక్సియా(ఆక్సిజన్ అందకపోవడం), గాయాలు, న్యూమోనియా వల్ల కూడా శిశువుల్లో మరణాలు చోటుచేసుకుంటున్నాయి. దేశంలో ఉన్న టీనేజర్లలో అయిదు శాతం మంది హైపర్‌టెన్సివ్‌గా ఉన్నట్లు గుర్తించారు. ఢిల్లీలో అత్యధికంగా హైపర్ పిల్లల సంఖ్య 10 శాతంగా ఉంది. ఆ తర్వాత యూపీ(8.6), మణిపూర్(8.3), చత్తీస్‌ఘడ్(7 శాతం) రాష్ట్రాలు ఉన్నాయి. భారత్‌లో ఉన్న 16 శాతం మంది టీనేజీ యువతలో ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు.

# ‘విశ్వాసం లేని వ్యక్తి బాలకృష్ణ.. ఆయనే పెద్ద సైకో’

**తాడేపల్లి:** అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలపై ఇటు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. మెగా అభిమానులు కూడా బాలయ్యను టార్గెట్ చేసి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. విశాఖలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ..‘సంస్కారం లేని వ్యక్తి బాలకృష్ణ. మందు తాగి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. చిరంజీవి తనతో సమానమని బాలకృష్ణ అనుకుంటారు. చిరంజీవి కాలిగోటికి బాలకృష్ణ పనికిరారు. స్వశక్తితో చిరంజీవి హీరోగా ఇండస్ట్రీలో స్థానం సంపాదించుకున్నారు. ఎన్టీఆర్ మీద చంద్రబాబు చెప్పులు వేయించిన రోజే బాలకృష్ణ చచ్చిపోయారు. బాలకృష్ణను కాల్పుల ఘటనలో కాపాడింది వైఎస్సార్. బాలకృష్ణ సినిమాలకు రేట్లు పెంచమని ఆదేశాలు ఇచ్చింది వైఎస్ జగన్. విశ్వాసం లేని వ్యక్తి బాలకృష్ణ. మెంటల్ సర్టిఫికెట్ ఉన్న వాళ్లకి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వకూడదు. చిరంజీవి ప్రకటన ద్వారా బాలకృష్ణ చెప్పిందంతా అబద్ధమని తేలిపోయింది. చిరంజీవి దంపతులను వైఎస్ జగన్ దంపతులు ఎంతో గౌరవించారు. చిరంజీవిపై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై జనసేన ఎలా స్పందిస్తుందో చూడాలి అని కామెంట్స్ చేశారు.

**చిరంజీవి కాలి గోటికి సరిపోవు బాలకృష్ణపై గుడివాడ ఫైర్**

వైఎస్సార్ జిల్లా...

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..‘అసెంబ్లీలో బాలకృష్ణ జులాయిగా వ్యవహరించాడు. బాలకృష్ణ ఇంట్లో గన్ ఫైర్ ఘటనలో నిన్ను కాపాడింది వైఎస్సార్ మరిచిపోయావా?. వైఎస్ జగన్ సినీ



పరిశ్రమ పట్ల స్పందించిన తీరును స్వయాన చిరంజీవి లేఖ రూపంలో తెలిపారు. నాడు వైఎస్ జగన్ చిరంజీవిని ఎంత ఆప్యాయంగా వ్యవహరించారో అందరికీ తెలుసు. సినీ ఇండస్ట్రీని ఇంటికి పిలిచి వైఎస్ జగన్ సమస్యలను పరిష్కరించారు. అసెంబ్లీ సాక్షిగా వైఎస్ జగన్‌ని అప్రతిష్ట పాలు చేసేలా కూటమి నాయకులు విమర్శించే పనిగా పెట్టుకున్నారు. బసవతారక క్యాన్సర్ ఆసుపత్రికి కోట్ల రూపాయలు సీఎం సహాయ నిధికి డబ్బులు మంజూరు చేసింది జగన్ అని తెలిపారు.

**కాకినాడ..**

వైఎస్సార్‌సీపీ నాయకురాలు వంగా గీతా మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌పై బాలకృష్ణ, కామినేని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. మాజీ సీఎం పట్ల అసెంబ్లీలో బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సభను అగౌరపరచడమే. అసెంబ్లీ అనేది ఎంతో పవిత్రమైన స్థలం. కేవలం 175 మందికి మాత్రమే ఆ పవిత్రమైన స్థలంలోకి వెళ్ళే అవకాశం వస్తుంది. చంద్రబాబు హయంలో టీడీపీ అధికారంలోకి వచ్చాకా.. ఎన్టీఆర్ పేరును ఒక జిల్లాకైనా పెట్టారా?. వైఎస్ జగన్ మాత్రమే ఎన్టీఆర్ పేరును ఒక జిల్లాకు పెట్టారు. వైఎస్ జగన్‌కు ప్రజలంటే అభిమానం. చిరంజీవి చాలా సౌమ్యమైన వ్యక్తి. ఎప్పుడు ఒక్క అడుగు తగ్గే ఉంటారు. వైఎస్ జగన్, చిరంజీవి ఎదుట వారిని గౌరవించే వ్యక్తులు. ఎవర్ని తక్కువ చేయాలనుకునే వ్యక్తులు కాదు. అలాంటి ఆ ఇద్దరు వ్యక్తులను చాలా తేలికగా మాట్లాడుతున్నారు. ఇది చాలా తప్పు. ఇక ముందు వైఎస్ జగన్, చిరంజీవిని తక్కువగా చేసి మాట్లాడవద్దు అని హితవు పలికారు.

**విశాఖ..**

మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ..‘బాలకృష్ణ పెద్ద సైకో. బాలకృష్ణను మించిన సైకో మరొకరు లేరు. వైఎస్ జగన్‌కు బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి. అసెంబ్లీలో బాలకృష్ణ తాగి మాట్లాడారు. చిరంజీవిని చూసి బాలకృష్ణ ఓర్వలేకపోతున్నారు. చిరంజీవి ఆధ్వర్యంలో సినీ బృందాన్ని వైఎస్ జగన్ ఎంతో ఆప్యాయంగా గౌరవించారు. తాగుబోతు బాలయ్యకు నోరే సరిగా తిరగదు. బాలకృష్ణ నటనకు ఏనాడు అవార్డుల రాలేదు. రికమండేషన్లతో అవార్డులు సాధించిన వ్యక్తి బాలకృష్ణ అని చెప్పారు.

**వైఎస్సార్ జిల్లా..**

నందమూరి బాలకృష్ణపై మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. అంజాద్ బాషా మాట్లాడుతూ.. ‘అసెంబ్లీని బాలకృష్ణ అపహాస్యం చేశారు. మందు తాగి వచ్చిన వ్యక్తిలా నందమూరి బాలకృష్ణ ప్రవర్తించాడు. ఆయన వ్యాఖ్యలను వైఎస్సార్ పార్టీ పూర్తి ఖండిస్తుంది. బాలకృష్ణ వ్యాఖ్యలను చిరంజీవి సైతం ఖండించారు. బాలకృష్ణ వ్యాఖ్యలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కనీసం ఖండించలేదు’ అని ఘాటు విమర్శలు చేశారు.

# కొత్తగా కారవాన్ పార్క్

**విశాఖపట్టణం :** రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ఆలోచనలు చేస్తోంది. ఈ క్రమంలోనే అల్లూరి జిల్లా లంబసింగి వద్ద కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇప్పటికే తాజంగి సమీపంలో భూమిని గుర్తించగా.. పర్యాటక శాఖ సీనియర్ అధికారులు ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించి కారవాన్ పార్కు ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కారవాన్ పార్కుల ద్వారా పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలనేది ప్రభుత్వం ఉద్దేశం.ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా కారవాన్ పార్కుల ఏర్పాటు తెరపైకి వచ్చింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇక ఆంధ్రా కశ్మీర్‌గా పేరొందిన లంబసింగి కి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ముఖ్యంగా ఈ వానకాలంలో లంబసింగి అందాలు కొత్త రూపు సంతరించుకుంది. ఈ అందాలను చూడటానికి, ఆస్వాదించడానికి ప్రకృతి ప్రేమికులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. ఈ నేపథ్యంలో లంబసింగిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా లంబసింగిలో పర్యాటకులను ఆకర్షించేందుకు కారవాన్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచించింది.


ఈ నేపథ్యంలో కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. లంబసింగిలో కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం తాజంగి సమీపంలోని ఒక ఎకరా ప్రభుత్వ భూమిని అధికారులు కేటాయించారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత స్థలాన్ని ఏపీ పర్యాటక శాఖ సీనియర్ ప్రాజెక్టు అధికారులు ఇటీవల పరిశీలించారు. కారవాన్ పార్కు ఏర్పాటుకు ఉన్న



సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఏజెన్సీలో కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం మొత్తం ఐదు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పాడేరు డివిజన్‌లో మూడు చోట్ల, రంపచోడవరంలో రెండుచోట్ల కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం స్థలాలు గుర్తించామని తెలిపారు. అలాగే అల్లూరి జిల్లాలో మొత్తం 147 హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు.మరోవైపు వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న కారవాన్ టూరిజం పాలసీలను అధ్యయనం చేసిన తర్వాత ఏపీ ప్రభుత్వం కారవాన్ టూరిజం పాలసీ తేసుంది. కారవాన్ టూరిజం పాలసీలో భాగంగా కారవాన్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. అరకు , భీమిలి వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. గతంలో ఎన్నడూ చూడని ప్రాంతాలకు కూడా సందర్శకులను తీసుకువెళ్లేలా ఈ కారవాన్ పార్కులు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. కావాలనుకున్నప్పుడు విశ్రాంతి తీసుకునేలా ఈ వాహనాలు ఏర్పాటు చేస్తారు. ఇందులో వసతి సౌకర్యాలు, పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయనున్నారు. వాకింగ్ ట్రాక్‌లు, సిట్-అవుట్, బ్యాడ్మింటన్ కోర్టులు వంటి ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతారు. అడవులలోని సుందరమైన ప్రదేశాలు, ప్రాంతాలకు సమీపంలో ఈ కారవాన్ పార్కులను అభివృద్ధి చేస్తారు.

# ఏపీకి క్యూ కడుతున్న ఐటీ సంస్థలు

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో అంతర్జాతీయ సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు ఐటీ సంస్థలు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. విశాఖ వేదికగా గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్ క్యాంపస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. తాజాగా మరో అంతర్జాతీయ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలిసింది. యాక్సెంచర్ సంస్థ ఏపీలో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. ఈ క్యాంపస్ ఏర్పాటు ద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని వెల్లడించింది. విశాఖపట్నం వేదికగా యాక్సెంచర్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు రాయిటర్స్ సంస్థ పేర్కొంది. ఈ ప్రతిపాదనలు ప్రస్తుతం చర్చల దశలోనే ఉన్నాయని.. అనుమతులు లభించడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపింది.మరోవైపు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం వాటికి 99 పైసలకే ఎకరం చొప్పున భూములు కేటాయించింది. ఈ నేపథ్యంలోనే యాక్సెంచర్ సంస్థ కూడా విశాఖలో కొత్త క్యాంపస్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. క్యాంపస్ ఏర్పాటు కోసం విశాఖలో పది ఎకరాలు భూమి కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది. యాక్సెంచర్ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై యాక్సెంచర్ సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.మరోవైపు విశాఖకు




టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థల రాకతో 20 వేల ఉద్యోగాలు లభిస్తాయని అధికారులు చెప్తున్నారు. కాగ్నిజెంట్ 183 మిలియన్ డాలర్లు, టీసీఎస్ 154 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నాయి. అటు తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ తర్లువాడలో ఏర్పాటు చేయనుంది. ఆ రకంగా విశాఖపట్నానికి ఐటీ సంస్థలు తరలి వస్తున్నాయని అధికారులు చెప్తున్నారు. ఇక గూగుల్ డేటా సెంటర్ కోసం సింగపూర్ నుంచి సముద్రంలో కేబుల్స్ తీసుకురావాలనే ఆలోచనలో అధికారులు ఉన్నారు. మొత్తానికి ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయి.

## లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

చేకూరుస్తుందని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టమ్ లో రైలు, రోడ్డు, జల రవాణాతోపాటు పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు పెద్దఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టమ్ లో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఆ జిల్లాల్లో బ్లాక్ సాయిల్..**

‘భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు.. అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆదేశించాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగైదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739 కిలోమీటర్లు జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి. వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు రైల్వే లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే హైస్పీడ్ రైల్వే కారిడార్‌కూ కేంద్రం అంగీకరించింది’ అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.

**విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు..**

‘హైదరాబాద్- బెంగళూరు కారిడార్, హైదరాబాద్- చెన్నై కారిడార్ నాలుగు లైన్ల రైల్వే లైన్లు రాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వేజోన్‌ను ఏర్పాటు చేశాం. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్లనున్నాయి. 1053 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఏపీకి ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నుల కెపాసిటీతో మనం హ్యాండిల్ చేయొచ్చు. అయితే 12 మిలియన్ టన్నులను మాత్రమే.. ఇప్పుడు హ్యాండిల్ చేయగలిగే రెండో స్థానంలో ఏపీ ఉంది. రామాయపట్నం ఏప్రిల్ 26వ తేదీకి, మచిలీపట్నం డిసెంబర్ 26వ తేదీకి పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఫిషింగ్ హర్బర్‌లు అన్ని పూర్తయితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తోంది. అమరావతి నుంచి కృష్ణా నదిలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్ట్ చేశాం. ఏపీలో ఆరు ఎయిర్‌పోర్టుల ఆపరేషన్ జరుగుతున్నాయి.. ఇంకొక్కటి విశాఖపట్నం ఎయిర్ పోర్టు నడుస్తోంది. విశాఖపట్నంలో రానున్న ఆగస్టు కల్లా మరో ఎయిర్ పోర్టు ఆపరేషన్‌కు వస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్యాసింజర్ ట్రాఫిక్ పెరిగింది’ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## డయేరియా వ్యాప్తి నివారణకు చర్యలు

-మొదటిపేజీ తరువాయి

ఆప్రాంతాలను పూర్తిగా కంటైన్మెంట్ చేసి వివిధ ఫుడ్ స్టాల్స్ ను పూర్తిగా నిలిపివేయడంతో పాటు మంచినీటి పైపు లైన్ల లీకేజీలను పూర్తిగా నియంత్రించాలని చెప్పారు. ఇటీవల విజయవాడ, గుంటూరు నగరాల్లో డయేరియా వ్యాప్తి చెంది స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అలాంటి సమయాల్లో అధికార యంత్రాంగం తక్షణం స్పందించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతోపాటు ఫుడ్ స్టాల్స్ ను పూర్తిగా మూసివేయించా లని ఆదేశించారు.మంచినీటి పైపులైన్లు లీకేజీలు లేకుండా ఎప్పటి కప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విధంగా అన్ని చేతి పంపులను,బోర్ వెల్స్ ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడంతో పాటు నీటి నాణ్యత పరీక్షలు కూడా చేయించాలని చెప్పారు. ఏగ్రామం లేదా వార్డులో ఎక్కడైనా డయేరియా లేదా జిఇ కేసులు వస్తే వెంటనే తక్షణ చర్యలు తీసుకుని ఆయా ప్రాంతాలను పూర్తిగా కంటైన్మెంట్ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు. డ్రైన్ల వెంబడి ఉండే మంచినీటి పైపులైన్లు లీకేజీలు లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సిఎస్ విజయా నంద్ అధికారులను ఆదేశించారు. ఈవిషయంలో మున్సిపల్, పంచాయితీ రాజ్ శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎక్కడైనా అధికారుల పర్యవేక్షణ లోపం లేదా నిర్లక్ష్యం కారణంగా డయేరియా లేదా జిఇ కేసులు ప్రబలితే ఎంతమాత్రం సహించేదని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.

గోదావరి,కృష్ణా నదులకు వరద ప్రవాహం పెరుగుతున్నందున ఆయా నదుల పరివాహక ప్రాంతాల జిల్లా కలక్టర్లు పూర్తి అప్రమత్తంగా ఉండి ఎప్పటి కప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని సిఎస్ విజయా నంద్ ఆదేశించారు. రానున్న మూడు రోజులు వర్షాలు, భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలక్టర్లను ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి, ఆర్టీజిఎస్ సిఇఓ, ఐఅండ్‌పిఆర్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వివిధ నదుల్లో ప్రస్తుతం వరదనీటి ప్రవాహం, వివిధ రిజర్వాయర్లతో నీటి ప్రవాహం,రానున్న రెండు మూడు రోజులకు సంబంధించిన వాతావరణ ముందస్తు సమాచారం తదితర వివరాలను సిఎస్ కు వివరించారు.

## ఎస్కేయూ అక్రమాలపై విచారణకు కమిటీ

-మొదటిపేజీ తరువాయి



ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ... పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. గురువారం ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్‌తో చనిపోయారని.. దీనిపై కొన్ని విద్యార్థి సంఘాలు ఆందోళన చేయడం సరికాదన్నారు. ప్రభుత్వపరంగా ఎలాంటి తప్పు లేకపోయినా రాజకీయాలు చేయడం సరికాదని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా యూనివర్సిటీ వీసీలను నియమిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీని టాప్ -100 వర్సిటీల్లో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యతను ముఖ్యమంత్రి తనకు అప్పగించారని పేర్కొన్నారు. కొంతమంది వారి స్వార్థం కోసం కావాలని విశ్వవిద్యాలయాల్లో గొడవలు సృష్టించడం బాధాకరమన్నారు.

**పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు**

రాష్ట్రంలో భవనాలు లేని పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు కళాశాలల భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. చోడవరం, పొన్నూరు, బేతంచర్ల, మైదుకూరు, గుంతకల్లు కాలేజీలకు భూములు కేటాయించామని.. మచిలీపట్నం, కేఆర్ పురం, అనపర్తిలో త్వరలో కేటాయిస్తామని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎంపీ లాడ్స్, సీఎస్ఆర్ నిధులను అనుసంధానించి సొంత భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు 70శాతంగా ఉన్నాయన్నారు. కన్వెన్షనల్ కోర్సులకు ఎవరూ రావడం లేదని.. వాటిని రీడిజైన్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## తీవ్ర అల్పపీడనం.. భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

సముద్రంలో వేటకు వెళ్లకుండా ఉండాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పొంగిపొర్లే కాలువలు, రహదారులు దాటే ప్రయత్నాలు చేయరాదని, ఈదురుగాలులు వీచే సమయంలో చెట్లు, లేదా శిధిల భవనాల వద్ద నిలబడరాదని హెచ్చరించారు. ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటించి, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను లేదా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని అన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను సాధిద్దాం

: ఐక్య వేదిక సంఘం

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్):



నంద్యాల పట్టణంలోని చాబోలు రోడ్డులోని మంజీరా సీడ్స్ ఆఫీసు నందు చాకలి ఐలమ్మ 130వ జయంతిని ఘనంగా నిర్వహించిన ఐక్య వేదిక సంఘం. ఈ సందర్భంగా ఐక్య వేదిక సంఘం నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని నంద్యాల పట్టణం నందు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రజక నాయకులు అందరూ ఈ కూటమి ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఐలమ్మ చేసిన పోరాటాల గురించి ఈ రజక నాయకులు మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం పోరాటం చేశారని నాయకులందరూ కొనియాడారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ జయంతిని ప్రభుత్వ కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని కొనియాడారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీ కూడా చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గర్వించదగ్గదని కొనియాడారు. మన ఆంధ్ర ప్రదేశ్ లో కూడా కూటమిప్రభుత్వం వచ్చే జయంతిని గవర్నమెంట్ కార్యక్రమంగా చేయవలసిందిగా అలాగే ఐలమ్మ చరిత్రను విద్య వ్యవస్థలోని పాఠ్యపుస్తకాలలో చేర్చాలని కోరారు. అలాగే మన ఆంధ్రప్రదేశ్లో కూడా యూనివర్సిటీలో కానీ, మెయిన్ కూడలికి గాని చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని ఈ కూటమి ప్రభుత్వాన్ని రజక నాయకులు కోరారు. గతంలో కీర్తిశేషులు ముఖ్యమంత్రి వారిలో అయినటువంటి ఎన్టీ రామారావు అప్పట్లో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నందు బిల్లును ఆమోదించి పార్లమెంటుకు పంపించడం జరిగినది. అప్పటినుంచి ఇప్పటివరకు ఎస్సీ సాధన కోసం రాష్ట్ర రజక నాయకులందరూ పోరాటం చేస్తూనే ఉన్నారు. ఆ పోరాట ఫలితంగా మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బిజెపి ఎమ్మెల్సీ అయినటువంటి సోము వీర్రాజు అసెంబ్లీలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని మాట్లాడడం మా రజక జాతి అందరం వారికి రుణపడి ఉంటామని రజక నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తుంబేటి కుసుమాంబ, బాల రంగయ్య , శ్రీరాములు, సీడ్స్ మద్దిలేటి, నాగరాజు, శాంతిరాం రాము, అంజి , శ్రీను, మల్లయ్య, మధు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ నీ పొగరు తగ్గించుకో మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 27 (శుభోదయం న్యూస్):




బాలకృష్ణ నీ పొగరు తగ్గించుకో మద్యం మత్తులో అసెంబ్లీకి వెళ్లి నువ్వు ఏం మాట్లాడుతున్నావో నీకు తెలియదుజగన్మోహన్ రెడ్డి మంచితనం ఆదరణ నీకు రాదు ఆనాడపై నిర్మాతపై జ్యోతిష్యుడు పై మద్యం మత్తులో తప్ప తాగి కాల్పులు జరిపిన సంఘటన అందరికీ తెలుసు ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిన్ను కాపాడుకోకపోయి ఉంటే ఈరోజు ఊ లు లెక్కిస్తూ జైలు పాలు అయ్యే వాడివి ఆ కృతజ్ఞత కూడా నీకు లేకుండా పోయింది ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి నీ మద్యం మత్తులో మాట్లాడడం నీకు తగదు అంటూ మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి శుక్రవారం వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బాలకృష్ణ తీరుపై దుమ్మెత్తి పోశారు. మర్యాద అంటే ఏమిటో జగన్మోహన్ రెడ్డిని చూసి నేర్చుకో ఆరోజు చిరంజీవిని ఘనంగా తన ఇంటిలో సన్మానించి ఆతిథ్యం ఇచ్చి ఆయన వెళ్ళేటప్పుడు కూడా గౌరవంగా జగన్ మోహన్ రెడ్డి బయటకు వచ్చాయని సాగనంపైన విషయం నీకు తెలియదా ఇలాగే మద్యం మత్తులో విమర్శించుకుంటూ పోతే వైఎస్ఆర్సిపి పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు.

# గాదెవారిపల్లి ఉపకేంద్రం పరిధిలో హై వోల్టేజ్ ఇబ్బందులు






కారంపూడి మండల జర్నలిస్టు ఆర్కే (శుభోదయం న్యూస్):

కారంపూడి మండలంలోని గాదెవారిపల్లి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలకు గత కొంతకాలంగా అధిక వోల్టేజ్ సమస్య వేధిస్తోంది. దీనివల్ల వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా గృహ పరికరాలు దెబ్బతింటూ భారీ నష్టాలు వాటిల్లుతున్నాయి.

**ట్రాన్స్‌ఫార్మర్ లోపమే కారణం**

స్థానిక సమాచారం ప్రకారం గాదెవారిపల్లి ఉపకేంద్రంలోని ట్రాన్స్‌ఫార్మర్‌లో టాప్‌చేంజర్, ఓ యాలిటీసీ కాయిల్ సరిగా పనిచేయకపోవడం వల్ల కరెంటు నియంత్రణ లోపిస్తోంది. ఫలితంగా సాధారణంగా 220-240 వోల్ట్స్ సరఫరా కావలసిన చోట 314 వోల్ట్స్ పైగా వస్తోంది. ఈ సాంకేతిక లోపం వల్ల వినియోగదారుల ఇళ్లలో ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలు ఒక్కసారిగా దెబ్బతింటున్నాయి.

**వినియోగదారుల గృహ పరికరాల నష్టం**

హై వోల్టేజ్ కారణంగా ఇప్పటికే పలువురి ఇళ్లలోని ఫ్రిజ్‌లు, ఫ్యాన్‌లు, ఇన్వర్టర్లు, టెలివిజన్లు వంటి పరికరాలు దెబ్బతిన్నాయి. అనేక ఇళ్లలో పరికరాలు కాలిపోవడంతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. “లైట్ ఆన్ చేస్తే పరికరం ఎప్పుడూ కాలిపోతుందేమోనని భయం వేస్తోంది” అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులపై గ్రామస్తుల ఆగ్రహం**

“సమస్యను పలు మార్లు ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇలా కొనసాగితే మరింత నష్టం వాటిల్లుతుంది” అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ సరఫరాలో లోపం తక్షణమే సరిదిద్దాలని, ప్రజలకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.కారం పూడి విద్యుత్ ఏ ఈ పెద్ద మస్తాన్ ను శుభోదయం న్యూస్ పత్రిక జర్నలిస్ట్ ఫోన్లో వివరణ కోరగా హై ఓల్టేజ్ సమస్య నా దృష్టికి వచ్చినది కావున త్వరలోనే అధిక ఓల్టేజ్ సమస్య లేకుండా చేస్తాను అని అన్నారు.

## దసరా సెలవులను సద్వినియోగం చేసుకుంటున్న విద్యార్థులు

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందు, ఒకేషనల్ కోర్సులో భాగంగా ఎలక్ట్రానిక్స్, ఆటోమేటివ్ కోర్సులను ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.పట్టణంలోని ఎలక్ట్రానిక్ ,ఆటోమోటివ్ షోరూమ్ ల నందు విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సందర్శించారు. వాటి యొక్క పనితీరు గురించి విద్యార్థులకు ఇంజనీర్లు, టెక్నీషియన్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు విరామ సమయాన్ని సద్వియం చేసుకోవాలని వారి యొక్క భవిష్యత్తుకు ఇప్పుడు నుంచే పునాదులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఈ ఒకేషనల్ కోర్సులో ఆటోమోటివ్ రంగంలో నలభై మంది విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ రంగంలో ఇరవై నాలుగు మంది విద్యార్థులు ఎంచుకున్నారు. కోర్సు పూర్తయిన తర్వాత విద్యార్థులకు అందజేస్తారని ఇంటర్న్షిప్ సర్టిఫికెట్లు అందజేస్తారని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ ట్రైనర్ అనిల్ కుమార్, ఆటోమోటివ్ ట్రైనర్ కుమారి పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలను తొలగిస్తారా.. ఇదేం న్యాయం

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 26 (శుభోదయం న్యూస్):



దసరా దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ మున్సిపల్ కార్యాలయం బయట ఫ్లెక్సీలను వైసీపీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నల్లన్న ఏర్పాటు చేస్తే వాటిని దగ్గరుండి మున్సిపల్ కమిషనర్ నయీా మహమ్మద్ తొలగించడం పట్ల వైసిపి నాయకులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లోకి వెళ్లి ఆయనతో వాగ్వాదం చేశారు పక్షులను వేస్తే తొలగిస్తావా ఇది ఏమిటి న్యాయం అంటూ ప్రశ్నించారు దాదాపు గంట సేపు కమిషనర్ తో వాగ్వాదం చేసిన వైసిపి నాయకుల మీపై కేసులు పెడతామని కమిషనర్ బెదిరించారు దీంతో మరో అడుగు ముందుకు వేసి పోలీసులకు ఫోన్ చేసి వైసిపి నాయకులను బెదిరించారు వైసీపీ నాయకులు పట్టణ అధ్యక్షుడు ఖలీల్ నియోజకవర్గ బూత్ వింగ్ అధ్యక్షుడు జన్నే మస్తాన్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కొనకొండ్ల అంజి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బాసిద్ ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ కార్యకర్తల పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య నాయకులకు స్వాగతం తెలిపిన పందిటి హరీష్


పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా పామూరు గ్రామములో గల ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సారె సమర్పించడానికి వచ్చినటువంటి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజర్ పల్లపోతు వెంకటేశ్వర్లు, మరియు జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బొగ్గవరపు సుబ్బారావు మరియు జిల్లా ఆర్యవైశ్య నాయకులకు ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షులు పందిటి హరీష్ ఆత్మీయంగా తన గృహానికి ఆహ్వానించి, సాదర స్వాగతం పలికారు. అల్పాహార విందు ఏర్పాటు చేసి, గౌరవప్రదంగా సత్కరించారు. అనంతరం మేళతాళల మధ్య, ఉత్సాహభరితమైన ఊరేగింపుతో వారిని వెంట తీసుకొని ఆలయానికి చేరి అమ్మవారికి సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజర్ పల్లపోతు వెంకటేశ్వర్లు, మరియు జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బొగ్గవరపు సుబ్బారావు మరియు జిల్లా ఆర్యవైశ్య నాయకులు, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన చైర్మన్ కోట నరసింహారావు, ఉపాధ్యక్షులు మంచిగంటే మధు, సెక్రెటరీ గాదంశెట్టి గురు నారాయణ, క్యాషియర్ దర్శి రాజేష్, కొత్తూరు గోపాల్, మెంటా నరసింహారావు, సోమిశెట్టి శ్రీనివాసులు, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య ప్రముఖులు, మరియు ఆర్యవైశ్య గణేశ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## శ్రీ మహాలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ శ్రీ మారెమ్మ దేవి

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 27 (శుభోదయం న్యూస్):



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మస్తాన్ పేటలో వెలసిన శ్రీ శ్రీ మారెమ్మ దేవాలయంలో అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు శుక్రవారంని పురస్కరించుకొని అమ్మవారికి తెల్లవారుజాము నుంచి కుంకుమ పూజ తో పాటు విశేష పూజలు నిర్వహించారు వందలాది మంది భక్తుల అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ నిర్వాహకులు రామ్మోహన్, ప్రతాప్ బాబులు భక్తులకు ఏ లోటు లేకుండా చూసుకున్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు మొండి చేయి చూపిస్తున్న ప్రభుత్వం

**బిసి సంక్షేమ పథకాలు తక్షణమే అమలు చేయాలి**

**ఐఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యమ్. రామకృష్ణ**

ఏపీ బ్యూరో, గూడూరు (శుభోదయం న్యూస్):

భవన నిర్మాణ కార్మికులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం, తక్షణమే సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలని ఎం. రామకృష్ణ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న రిటైర్మెంట్ ఉద్యోగుల భవనంలో శనివారం బిసి డబ్ల్యూయు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఐఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేను నెలల అయినా అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, అంగన్వాడీ, ఆశా, ఆయాలు, మున్సిపల్ కార్మికులు సమస్యలపై సమీక్ష చేయకుండా, కార్పొరేట్, ప్రైవేట్ యాజమాన్యాలకు ప్రయోజనం చేకూరే విధంగా కర్రేడులో వున్న సాగు భూములను, ప్రభుత్వ స్థలాలను అదానీ, అంబానీ, బిర్లా, లూలూ కంపెనీలకు కట్ట బెట్టడం ఎవరి ప్రయోజనాల కోసం అని, అయన ప్రశ్నించారు. భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డుకి చెల్లించిన డబ్బులను దారి మళ్లించి నిర్మాణ రంగంలో ఉన్న కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డి.పి. పోలయ్య




మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ప్రజలను, శ్రామిక వర్గాన్ని మోసం చేస్తున్నాయన్నారు. అడవి సంపదను కార్పొరేటు వాళ్ళకు కట్టబెడుతూ మావోయిస్టులను దేశ ప్రజలకు బూచిగా చూపించి నరమేధానికి మోడీ ప్రభుత్వం పూనుకుంటుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పిపిపి ద్వారా ప్రైవేటీకరణ చేయటం అంటే వైద్య విద్యను పేదలకు దూరం చేయడమే అన్నారు. కర్రేడు భూములు ప్రజలకు ఇవ్వమంటే ప్రజలపై నిర్బంధాన్ని ప్రయోగించటం దురదృష్టకరమన్నారు. అనంతరం బిసి డబ్ల్యూయు రాష్ట్ర నాయకులు జి. హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులసంక్షేమ బోర్డు నిర్వీర్యం చేసే సర్క్యులర్ 1214 ను రద్దు చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును అమలు చేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న భవన నిర్మాణ కార్మికులు రాష్ట్రంలో 35 లక్షల కుటుంబాలవారు సుమారుగా 40 రకాల వృత్తులలో పని చెస్తూ భవన నిర్మాణ రంగాన్నే నమ్ముకుని జీవిస్తున్నారన్నారు. గడిచిన ఆరు సంవత్సరాలుగా భవన నిర్మాణ రంగం ఉపాధి కోల్పోయి కార్మికులు దుర్భర జీవితం గడుపు తున్నారన్నారు. మృతి చెందిన కార్మికుడికి తక్షణమే10 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, సహజ మరణం చెందిన కార్మికుడికి సంక్షేమ బోర్డు నుండి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికుడికి సంక్షేమ బోర్డు నుండి వృద్ధాప్య పెన్షన్ ఐదువేల రూపాయలు ఇవ్వాలని, గడిచిన ఐదున్నర సంవత్సరాలుగా ప్రమాదాల బారిన పడిన కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి ఇవ్వవలసిన నష్టపరిహారాలు తక్షణమే ఇవ్వాలని, సంక్షేమ బోర్డు కార్డుకు డిజిటల్ హెూదా, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సబ్సిడీపై లోన్లు ఇచ్చి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ యూనియన్ రాష్ట్ర నాయకులు షేక్ మిరావలి, పి ఓ డబ్ల్యుయు నాయకులు ఆసియా, బి. మమతా,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు, కే రమేష్, కె చంగల్ రావు, ఐ ఎఫ్ టి యు నాయకులు కె చంగల్ రావు, బీసీ డబ్ల్యూ యు జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు డి. నవకోటి, ఎం అనీల్, నాయకులు రత్నం, ఐ ఎఫ్ టి యు మండల నాయకులు పంతగిరి రత్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు అభివృద్దే ధ్యేయం

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):




ఏలూరు, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, జిల్లా అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నా ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ప్రజల నుండి వచ్చిన వినతులు స్వీకరించారు. సమస్యల తక్షణ పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ: 37 మందికి 17.5 లక్షలు విలువైన చెక్కులను అందించిన ఎంపీ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ?బాదంపూడి ఎస్సీ కాలనీ గ్రామస్థులు ఎంపీను కలిసి ప్రతిపాదిత రైల్వే గేట్ రోబ్ వల్ల పేదల ఇళ్ళు కోల్పోతున్న పరిస్థితిని ఎంపీ కి వివరించారు. దీనిపై స్పందించిన ఎంపీ రైల్వే అధికారులతో చర్చించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో సమావేశం నిర్వహించారు.జీలుగుమిల్లి వద్ద నేవీ ఆయుధాగారం ఏర్పాటు జిల్లాకు వరం వంటిదని, ఈ ప్రాజెక్టు వల్ల పోలవరం నియోజకవర్గంతో పాటు ఏలూరు జిల్లాకు కూడా పేరు వస్తుందన్నారు. దేశంలో ఎన్నో ఆయుధ డిపోలు ఉన్నాయి, భద్రతాపరంగా ఎటువంటి ముప్పులేదు, కేవలం 1166 ఎకరాల్లోనే ఈ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తున్నారు, భూమి కోల్పోయే రైతులకు ఆర్ ఆర్ ప్యాకేజీ కింద పరిహారం చెల్లిస్తామని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉండే వెనుకబడ్డ పోలవరం ప్రాంతం కూడా పట్టణాలతో సమంగా అభివృద్ధి చెందాలని, అక్కడి యువతకు ఉపాధి అవకాశాలు లభించాలనే ఉద్దేశంతోనే జీలుగుమిల్లి ప్రాంతంలో ఈ డిపో పెట్టాలని నిర్ణయించామన్నారు. అపోహలతో అభివృద్ధి కార్యక్రమాలకు ఎవరూ అడ్డుపడొద్దని విజ్ఞప్తి చేస్తున్నామని, గిరిజనులకు కూడా విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు లభించాలనేదే మా ధ్యేయం అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.ఏలూరు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై ఇప్పుడు రాష్ట్రమంతా చర్చించే పరిస్థితి వచ్చిందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్ డి ఏ ప్రభుత్వం రాష్ట్ర సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తోందన్నారు. ఢిల్లీ లో కేంద్ర మంత్రులతో మాట్లాడి పొగాకు, పామాయిల్ రైతులకు మంచి గిట్టుబాటు ధర లభించేట్ల చేయడంతో రైతులు కూడా సంతోషంగా ఉన్నారని ఎంపీ చెప్పారు.ఏలూరు పార్లమెంట్ పరిధిలో ?13 ఆర్వోబీలకు అనుమతులు వచ్చాయి. త్వరలో పనులు ప్రారంభం అవుతాయి. రైల్వే గేట్ల వద్ద ప్రజల కష్టాలకు తెరపడనుందన్నారు. ఈ వర్షాకాలం తర్వాత రోడ్ల పనులపై దృష్టిసారిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పోలవరం ప్రాజెక్ట్ పనులు లేటు అవ్వటంతోపాటు, ప్రాజెక్ట్ వ్యయం పెరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా 2027 కి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

# కేశఖండన కార్యక్రమంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



మండలంలోని ఊరందూరు గ్రామ వైయస్సార్సీపి నాయకులు సురేష్ రెడ్డి కుమారుడి కేశఖండన కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు. మధుసూదన్ రెడ్డి పాల్గొని సురేష్ రెడ్డి పిల్లలను ఆశీర్వదించి సహబంతి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పార్టీ శ్రీకాళహస్తి రూరల్ మండలాధ్యక్షుడు చెవిరెడ్డి.మధుసూదన్ రెడ్డి,సుమన్ రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి దిలీప్,పవన్, మునికృష్ణ, నవీన్,శివ, అరుణాచలం నరేంద్ర దాసు మనోజ్ చెంచుకృష్ణ,భాను, లోకేష్,సంజీవయ్య, రామ్ చరణ్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వస్థ్ నారి - సశ క్త్ పరివారితో అందుబాటులో ప్రతి మహిళకు వైద్యం

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



శుక్రవారం పామూరు స్థానిక ఎర్రజేలు ప్రాంతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వస్తినారి స్వస్త్ పరివార్ కార్యక్రమం షేక్ హాజీ గౌస్, మరియు ముబీనా మౌలాలి, కావేరి రసూల్,అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యరవ రమా శ్రీనివాసులు, మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబాలు బలంగా ఉంటాయని మహిళలు బీపీ, షుగర్,గర్భకోశ, గుండె సంబంధిత వ్యాధులలో అవగాహన కలిగి ఉండాలని సకాలంలో వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ వైద్యులు రవళి, మహిళలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇచ్చారు, ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ గోళ్ల పద్మజ, వైద్య సిబ్బంది కావేటి సుబ్రహ్మణ్యం, అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు మరియు బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, మోబిన మౌలాలి, వార్డు నెంబర్ షేక్ నాయబ్ రసూల్, టిడిపి మహిళ నేత షేక్ షాహిర, మోషే, టిడిపి శ్రేణులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన ఈపాస్ మిషన్ అందుకున్న...

**రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జింకల వెంకటేష్**

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 27 (శుభోదయం న్యూస్) :



రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో శుక్రవారం విజన్ టెక్ సంస్థ వారు రేషన్ డీలర్లకు నూతన ఈపాస్ మిషన్ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జింకల వెంకటేష్ కు వారు అందజేశారు.

# శ్రీకనకదుర్గమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధు

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



దేవి నవరాత్రులు శుభ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని కనకాచలంకొండపై వెలసిన శ్రీకనకదుర్గమ్మ తల్లికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అభిషేక సేవలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించ్చారు. ఈ అభిషేక కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్నా రాయల్,జై శ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్, మోగరాల గణేష్, యకాణిపాకం సురేష్, యశ్వంత్ రెడ్డి, కుమార్, మనీ, రవి,సతీష్,సూర్య,బాబి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో గళం విప్పిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) :



స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ముప్పై శాతం రిజర్వేషన్ కల్పించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి శుక్రవారం అసెంబ్లీ సమావేశాలలో స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ముప్పై శాతం రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తన గళం బలంగా వినిపించారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు కాకుండా స్థానికేతరులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ స్థానికుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమలలోనూ ఏర్పాటుచేసి ఉత్పత్తిని కొనసాగిస్తున్న పరిశ్రమలలోనూ స్థానికులకు రిజర్వేషన్ అంశాన్ని ప్రభుత్వం పరిగణలోనికి తీసుకొని భూములు ఇచ్చి పరిశ్రమల ఏర్పాటుకు సహకరించిన స్థానికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపిన నీటి సంఘం చైర్మన్ కొర్రపాటి సురేంద్ర..

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



బద్వేల్ నియోజకవర్గ జనసేన పార్టీ తరపున బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ఎన్నికైన నా చిన్ననాటి స్నేహితుడు చిన్ని సుబ్బారావు, మున్ముందు ఇలాంటి ఎన్నో మంచి పదవులు స్వీకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను..

# ప్రభుత్వ ఆసుపత్రికి నూతన వైద్య పరికరాలను ప్రారంభించిన...ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):




ఏలూరు, జిల్లా అర కొర సౌకర్యాలు, వైద్య పరికరాల కొరతతో ఇబ్బంది పడుతున్న ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి కొంత స్వాంతన చేకూరింది. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద గెయిల్ ఇండియా ద్వారా కోటి రూపాయల విలువైన వైద్య పరికరాలు సమకూరాయి. వీటిని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించడంతో, అత్యవసర వైద్య పరికరాలు రోగులకు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వ ఆసుపత్రికి అందిన వైద్య సామగ్రిలో అనస్థీషియా వర్క్ స్టేషన్ (2), కార్డియోటోకోగ్రఫీ మెషిన్లు (2), కంప్యూటెడ్ రేడియోగ్రఫీ సిస్టమ్ (ఎక్స్‌రే క్యాసెట్ రీడర్), హెమటాలజీ అనలైజర్ (ఓపెన్ లూప్), ఆపరేషన్ థియేటర్ లైట్లు పది ఐసీ ఇ లైన్డ్ రిఫ్రిజిరేటర్లు ఉన్నాయి. గతంలో రెండు మూడు సార్లు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, సమస్యలపై ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ అత్యవసర వైద్య పరికరాలు లేకపోవడంతో రోగులు పడుతున్న ఇబ్బందులను గమనించారు. ఎంపీ సూచనల మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఈ ఏడాది మార్చిలో గెయిల్ ఇండియాకు లేఖ రాశారు. అంతటితో వదిలిపెట్టకుండా, సీఎస్ఆర్ కింద నిధులు కేటాయించి ఈ వైద్య పరికరాలు ఏర్పాటు చేయాల్సిందిగా గెయిల్ ఇండియాను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్వయంగా కోరడంతో సానుకూలంగా స్పందించిన ఆ సంస్థ నిధులు కేటాయించింది. గత శుక్రవారం ఈ ఎక్విప్మెంట్ ఆసుపత్రికి చేరాయి. వాటిని ఈరోజు రోగులకు అందుబాటులోకి తీసుకురావటం జరిగింది. వీటిని ఈరోజు రోగులకు అందుబాటులోకి తెచ్చిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం ప్రధానమని, ప్రతి రోజూ వందలమంది పేద ప్రజలు వివిధ ఆరోగ్య సమస్యలపై ఈ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారని, వారికి సరైన సౌకర్యాలతో ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులుగా తమపై ఉందన్నారు. అందులో భాగంగా, ఈరోజు కొన్ని వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకురాగలిగామని, ఆసుపత్రి అభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తానని, భవిష్యత్తులో మరిన్ని వసతుల కల్పనకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రికి రెండు అధునాతన అంబులెన్సులు కూడా కొద్ది రోజుల్లోనే అందిస్తామన్నారు. ఆసుపత్రి అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే, కలెక్టర్, తాను కలిసికట్టుగా కృషి చేస్తున్నామని చెప్పారు. రోగులను తమ కుటుంబ సభ్యులుగా భావించి, ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా మంచి వైద్యం అందించి వారిని ఆరోగ్యంగా, సంతృప్తిగా ఇంటికి పంపేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. సిఎస్ఆర్ కింద ప్రభుత్వ ఆసుపత్రికి కోటి విలువైన వైద్య పరికరాలు అందించడానికి కృషి చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ఆసుపత్రి సూపర్నింటెండెంట్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గానికి సంబంధించి ఏ సమస్య దృష్టికి తీసుకువచ్చినా వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసే యువ ఎంపీ ఇక్కడ ఉండటం ఏలూరు ప్రజల అదృష్టమని కొనియాడారు. కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ.. ఆసుపత్రిలో పెండింగ్ లో ఉన్న సమస్యలన్నీ ఒక్కటొక్కటిగా పరిష్కారానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది కూడా తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి రోగులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి), కలెక్టర్ వెట్రి సెల్వి, గెయిల్ ఇండియా జీఎం నారాయణ, హెల్త్ కేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శరత్, ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి





**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) :

ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ మాట్లాడుతూ,పాఠశాల కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు చేయాలి,నిషేధిత మాదకద్రవ్యాల పై కేసులు నమోదు చేయండి,అన్ని శాఖలు పోలీస్ శాఖకు సహాయ సహకారాలు అందించాలి,అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి,పాఠశాల కళాశాలకు వెళ్లే విద్యార్థులకు డ్రగ్స్, ట్రాఫిక్ పై అవగాహన కల్పించాలి బాపట్లను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో మాదకద్రవ్య నివారణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో, కళాశాలలో ఈగల్ టీం లను ఏర్పాటు చేసి మాదక ద్రవ్య వినియోగం వలన కలిగే నష్టాలను గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో నిషేధిత మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకాలపై కేసులు నమోదు చేయాలన్నారు. పాఠశాలల్లో డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. అన్ని శాఖలు పోలీస్ శాఖకు సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు. పోలీస్ శాఖకు మరియు ఇతర శాఖలకు మధ్య దూరం ఉండకూడదని అన్నారు. పోలీస్ శాఖతో ఒక స్నేహభావంతో పనిచేయాలని ఆయన అన్నారు. బాపట్లలో రిహాబిటేషన్ సెంటర్ ఏర్పాటు కొరకు ప్రతిపాదన పంపాలని జిల్లా కలెక్టర్ పరిపాలన అధికారికి సూచించారు. మున్సిపల్ కమిషనర్లు,మండల పరిషత్ అధికారులు వారి ప్రాంతాల్లో సమస్యాత్మక ప్రదేశాలు గుర్తించి వాటిలో గల పాత భవనాలు, పాత బస్సులు ఉండకుండా చూడాలన్నారు. అక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటాయని అన్నారు. వాటిని అరికట్టాలని అన్నారు. ఆ ప్రదేశాలలో సీసీ కెమెరాలు, లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. బాపట్లలో అటువంటి సమస్యాత్మక ప్రదేశాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ సమస్యాత్మక ప్రదేశాల్లో ఉన్నటువంటి భవనాలు ప్రైవేటు వ్యక్తులకు సంబంధించినవయితే వారికి నోటీసులు ఇచ్చి వాటిని ఉపయోగంలోనికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వంకు సంబంధించినవి అయితే వాటిని వెంటనే తొలగించాలన్నారు. పోలీస్ శాఖ వారు పాఠశాలలకు, కళాశాలకు వెళ్ళి విద్యార్థులకు డ్రగ్స్, ట్రాఫిక్ పై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ 10 సూత్రాలలో 9 సూత్రాలు ప్రగతికి సంబంధించినవి అయితే 1 సూత్రం డ్రగ్స్,మహిళలపై అత్యాచారాలు వాటికి సంబంధించినవని ఆయన తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి బాపట్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.గంజాయి ఏ రూపంలో ఉన్న అది ఎక్కడి నుండి వస్తున్నది, దానిని నిర్మూలించే ఉద్దేశంతో ఈగల్ అనే ఆపరేషన్ సంస్థను రాష్ట్ర పోలీస్ శాఖ ఏర్పాటు చేసిందని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు తెలిపారు. దీనికి అధికారులు అందరూ సహకరించాలని ఆయన కోరారు. అందరి సహకారంతో జిల్లాలో 2022 నుండి 2025 సంవత్సరం వరకు మొత్తం 73 కేసులు నమోదు చేయడమైనదని తెలిపారు. గంజాయి ముఖ్యంగా ఒరిస్సా, అల్లూరి సీతారామరాజు జిల్లా, రామచంద్రాపురం నుండి జిల్లాకు వస్తుందని ఆయన తెలిపారు. బాపట్ల జిల్లాలో గంజాయి సరఫరా, అమ్మే వాళ్ళు స్టువర్ట్ పురం, చీరాల ప్రాంతంలో ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లాలో 14 యాంటీ గంజాయి టీంలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గంజాయి రవాణాను పట్టుకోవడం జరుగుతుందని జిల్లాలో ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసుల్లో 38 మందిని పదేపదే నేరం చేసేవారిగా గుర్తించడమైనదని అన్నారు. డ్రగ్స్ హాట్ స్పాట్లను గుర్తించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు వచ్చే రైళ్లు కూడా తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎక్కడైనా గంజాయి అమ్ముతున్న, కొంటున్న సదరు వ్యక్తుల వివరాలను 1972 టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేయాలని ఆయన తెలిపారు. అట్లు తెలిపిన వారి సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ అధికారి రాజ్ దేబోరా, బాపట్ల రేపల్లె చీరాల రెవెన్యూ డివిజన్ అధికారులు, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భర్తీపూడి రైల్వే గేటు ప్రజలకు నానా ఇబ్బందిగా మారింది

**బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు**


బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) :

బాపట్ల మండలం భర్తీపూడి గ్రామం రైల్వే గేటు గత మూడు సంవత్సరాల నుంచి అండర్ గ్రౌండ్ గేటు బ్లాక్ చేశారు ఇంతవరకు వర్క్ మొదలు పెట్టకపోవడం చాలా బాధాకరం అన్నారు, ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు రాజారావు మాట్లాడుతూ ఈ గేటు బత్తిపూడి గుడిపూడి యాజలి అనేక రైతులకు వాహనాలు నడుస్తూ ఉంటాయి. మూడు సంవత్సరాల నుండి బ్లాక్ అయిపోవడం ప్రజలకు నానా ఇబ్బందిగా మారింది, అదేవిధంగా ఉన్న రోడ్లు టిప్పర్లు తిరిగి పూర్తిగా రోడ్లు పాడైపోయాయి, బాగున్న రోడ్లు పాడైపోయిన తర్వాత అధికారులు గానీ నాయకులు గానీ పట్టించుకోకపోవడం చాలా బాధాకరం, తక్షణమే నాయకులు అధికారులు రోడ్లు బాగుపరిచి గేటు లోనుంచి వెహికల్స్ పోయే విధంగా అవకాశం కల్పించాలని, అండర్ గ్రౌండ్ గేటు ఇక్కడ ఇబ్బందికరంగానే ఉంటదని దయచేసి ఆలోచన చేసి భర్తీపూడి ప్రజలకు పైనున్న గ్రామాల ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఈ సందర్భంగా తెలియజేశారు,



## జై శ్రీమన్నారాయణ! శ్రీమతే రామానుజాయ నమః.......

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గ మడకవారిపల్లి గ్రామంలో శ్రీ సుదర్శన ఆశ్రమం.. శ్రీ శ్రీ శ్రీరామానుజాఆచార్యుల వారి దివ్య ఆశీసులతో దసరా శరన్నవరాత్రి మహోత్సవం సందర్బంగా ఈరోజు 5 వ రోజు శ్రీ రాజ రాజేశ్వరి దేవి శ్రీ మహాలక్ష్మి దేవి అవతారం లో శిశ్య కోటి భక్తులఅందరికి అంగరంగ వైభవంగా ఉత్సవ దర్శనం జరిగినది..అర్చకులు, శ్రీ మాన్ వెంకట ప్రసాదాచార్యులు వెంకటేశ్వరాచార్యులు.

## కపర్దీశ్వర స్వామి కోన ఆలయ అభివృద్ధికి కృషి

**రాజంపేట జనసేన పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ**

సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ):



లంకమల అందాల కొండల్లో జలపాతాలు జరజర అంటూ ఎత్తైన కొండల్లో పచ్చని లంకమల అందాల సొగసుల్లో వెలసిన కబర్దీశ్వర కోన అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంది సిద్దవటం గ్రామ శివారులోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపాన లంకమల అభయారణ్యం కపర్దీశ్వర కోన అభివృద్ధి కొరకై శుక్రవారం రాజంపేట జనసేన పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ నాంది పలికారు. ఆలయ గర్భగుడి పై నూతన గోపురం గజ స్థంభం ఆలయ ప్రహరీ చుట్టు చదును గ్రానైట్ పనులకు శ్రీకారం చుట్టారు ప్రతి ఏటా మహాశివరాత్రి రోజు వారి తల్లి తల్లిదండ్రులు కీర్తిశేషులు అతి కారి వెంకట సుబ్బయ్య, రోషమ్మ పేర్లమీద వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు రాత్రి వేళలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరుపుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న జనసేన రాజంపేట పార్లమెంటు సమన్వయ అతి కారి కృష్ణకు శివ భక్తులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బి ఓబులయ్య, ఉప సర్పంచ్ హిదాయత్, మండల కూటమినేతలు గంగయ్య, విజయ్, కల్లోజి శంకరయ్య, బాబి, గౌస్ బాషా, మరికొందరు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాల సాధన కోసం నూతన ఉపాధ్యాయులు కృషి చేయాలి

**డాక్టర్ సందే మాధవరావు**

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 27 (శుభోదయం న్యూస్):



నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు .డా. సందే మాధవరావు శుభాకాంక్షలు తెలిపారుసమాజము విద్య వలన అభివృద్ధి చెందుతున్నదని ఎన్నో సంవత్సరాల క్రితం విద్య యొక్క ప్రయోజనాలు తెలుపుతూ మహనీయులు జ్యోతిబా ఫూలే, సావిత్రి భాయి ఫూలే" సమాజాన్ని ప్రభావితం చేసేది విద్య అని ఆనాడే గుర్తించి సమాజాన్ని అధ్యయనము వైపు నడిపించి సామాజిక స్పృహతో అట్టడుగున ఉన్న వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిచేశారు.వారి ఆశయ సాధన స్ఫూర్తితో మాన్య ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, మానవ వనరులు (విద్యా) శాఖామాత్యులు శ్రీ నారా లోకేష్ అతి తక్కువ సమయంలో డీఎస్సీ 20 25 నిర్వహించి, ఉత్తర్వులు నేరుగా ఇవ్వడము ఉపాధ్యాయుల పట్ల గౌరవానికి నిదర్శన ఈ సందర్భంగా మహనీయుల ఆశయాలు, లక్ష్యాలు దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల సమగ్ర వికాసానికి తోడ్పడే విధంగా... సమాజం పవిత్రమైన, అత్యున్నత స్థాయిని కల్పించే వృత్తి రీత్యా ఉపాధ్యాయులుగా సమాజానికి సేవచేస్తూ,అభివృద్ధి లో నడిపించడానికి గొప్ప అవకాశం నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు కలిగింది .ఈ అవకాశము వినియోగించుకునే దిశగా అడుగులు వేయాలని నేటి ఉపాధ్యాయుల బృందం ముందుకు రావాలి అని కోరుతూవారికిమహనీయుల సంస్మరణ సేవా సమితి అధ్యక్షుడు డా. సందే మాధవ రావు శుభాకాంక్షలు తెలియచేశారు.నేటి కూటమిప్రభుత్వం అసాధ్యమనుకున్న పని ఏడాది లోగా పూర్తి చేసి ఎటువంటి వివాదాలు లేకుండా నియామకాలు జరపడం అభినందనీయం అని తెలిపారు.

# నేవి అయుధ డిపో మాకొద్దంటు నిరసనగా దిష్టిబొమ్మలు దహనం చేసిన-గిరిజనులు

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):




ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలో గురువారం జరిగిన బిజెపి సమావేశం లో వంకవారిగూడెం ఏజెన్సీ ప్రాంతంలో నేవీ ఆయుధ డిపో ను ఏర్పాటు చేయడం వల్ల గిరిజనుల అభివృద్ధి జరుగుతుందని బిజెపి నాయకుల సమావేశం లో పలువురు మాట్లాడటం తో పాటు దానికి కృషి చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం పట్ల స్థానిక గిరిజనులు తీవ్ర స్థాయి లో మండి పడుతున్నారు. మా గ్రామాల్లో నేవీ ఆయుధ డిపో ఏర్పాటు చేయవద్దు అంటుంటే బయట వ్యక్తులు ఇలా వ్యతిరేక ప్రకటనలు చేయడం పట్ల ఆగ్రహం తో శుక్రవారం మండలం లోని దాట్లవారిగూడెం, మడకవారిగూడెం గ్రామాల్లో మాకొద్దు మాకొద్దు ఈ ఆయుధ డిపో మాకొద్దు అంటూ గ్రామల్లో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే ల తో పాటు బిజెపి నాయకుల దిష్టి బొమ్మలను దహనం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు పొట్ట వెంకటేశ్వరరావు, మడకం శేషారావు, వంక రామకృష్ణ, పొట్ట రామారావు, తెల్లం సోమరాజు మాట్లాడుతూ మా వంకవారిగూడెం పంచాయితీలోని ఏజెన్సీ గ్రామాల్లో ఆయుధ డిపో ఏర్పాటు చేయడం కుదరదని గత మూడు సంవత్సరాలుగా జరిగిన గ్రామ సభల్లో ఏకగ్రీవంగా వ్యతిరేక తీర్మనాలు చేసినట్లు గుర్తు చేశారు. ఏజెన్సీ లోనే నేవీ ఆయుధ డిపో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నమన్నారు. ఇదిలా ఉండగ గురువారం జరిగిన బిజెపి నాయకుల సమావేశం లో ఏజెన్సీ ప్రాంతంలో ఆయుధ డిపోను ఏర్పాటు చేస్తే అభివృద్ధి జరుగుతుందని, ఉపాధి దొరుకుతుందని అనడం దారుణమని అన్నారు. మా గ్రామాల్లో నేవీ ఆయుధ డిపో ఏర్పాటు చేయనున్నట్లు ఇచ్చిన ప్రకటన ను వెనక్కి తీసుకోవాలని, లేని పక్షం లో స్థానిక గిరిజనులంతా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏజెన్సీలో గిరిజనులకు కొన్ని చట్టాలు ఉన్నాయని ఆ చట్టాలు అందరూ తప్పక గౌరవించాల్సిందేనని, చట్టాన్ని ఎవరు వ్యతిరేకించిన గాని ఊరుకోనిది లేదని స్థానిక గిరిజనులు హెచ్చరించారు.

# మూడు సంవత్సరాల నుండి రైల్వే గేటు మూతపడటం ఎంతవరకు న్యాయం

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) :



బాపట్ల మండలం భర్తీపూడి గ్రామం మల్లవరపు గాంధీ ఎమ్మార్పీఎస్ బాపట్ల మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో అప్పికట్ల నుండి బర్తీపూడి వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే గేట్, తీసివేసి అండర్ బ్రిడ్జి చేస్తామని11-3-2024, నుండి10-9-2024 పూర్తి చేసి ఇస్తామని గ్రామపంచాయతీకి లెటర్ ఇవ్వడం జరిగింది అయితే ఈరోజు కి 18 నెలలు కావస్తున్నా పని కాస్త కూడా ముందుకు కదలని పరిస్థితులు ఉన్నవి దీనివలన గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్కూల్ కెళ్లే పిల్లలైతేనేమి గ్రామస్తులు మంచినీళ్ళకైతేనేమి ఏమైనా చనిపోతే స్మశానానికి తీసుకురావడానికి ఇబ్బందికరంగా ఉంది, వ్యవసాయ పనులు చేసుకున్న వారికి ఇబ్బందిగా ఉంది గ్రామంలో ఎవరికైనా అనారోగ్యం లేకపోతే ప్రమాదం జరిగితే 108 అంబులెన్స్ గానీ ప్రైవేట్ వాహనాలు గాని వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి, ఎక్కడో గుడిలో ఉన్న గేట్ కి వెళ్ళాలి అక్కడికి వెళితే కనీసం రెండు నుండి మూడు ట్రైన్ లకు వరకు గేట్ వేస్తున్నారు కనీసం అంటే 30 నిమిషాల నుండి 40 నిమిషాలు ఆ సమయంలో జరగవలసిన ప్రమాదం జరగబోతోంది, కావున ఈరోజు ఇక్కడికి ఇన్స్పెక్షన్ నిమిత్తము ఢిల్లీ నుండి వచ్చిన (సి ఎస్ ఆర్), కి విజయవాడ నుంచి వచ్చిన (డిఆర్ఎం)కి (డి ఈ,)కి మల్లవరపు గాంధీ ఎమ్మార్పీఎస్ బాపట్ల మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో బట్టిపూడి గ్రామస్తులు తరపున అర్జీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆ చంటి అమరేష్ గ్రామ మాజీ సర్పంచ్ కారుమూరి నాగరాజు మర్రిపల్లి నాగరాజు కాకర్లమూడి కిరణ్ కుక్క మల్ల నాగయ్య కాకా శ్రీనివాసరావు గ్రామస్తులు పాల్గొన్నారు,

# ప్యాడిసన్ పేట లేఅవుట్ నందు ఉంటున్న ప్రజల సమస్యలు పరిష్కరించాలని...మున్సిపల్ కార్యాలయం ముట్టడి





బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) :

ఈ సందర్భంగా సిఐటియు బాపట్ల పట్టణ నాయకులు కి.శరత్ మాట్లాడుతూ బాపట్ల పట్టణం నందు గల ప్యాడిసన్ పేట లేఅవుట్ లో గత నాలుగు సంవత్సరముల నుండి సుమారు 1000 కుటుంబాలు నివాసం ఉంటున్నా ప్రజల సమస్యలు పట్టని గత వైసిపి ప్రభుత్వం ప్రస్తుత కోటమి ప్రభుత్వం లలోని అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజల చేత పనులు కట్టించుకొని ప్రజల సమస్యలు గాలికి వదిలేసారు అని అన్నారు లేఅవుట్ నందు స్థలాలు ఇప్పటి నుండి ఇక్కడ నివాసము ఉంటున్న ప్రజలును ఏ వార్డు పరిధిలోకి చేర్చకుండా నివాసాలకు ఇంటి నెంబర్లు ఇవ్వకుండా కనీసం నివసిస్తున్నటువంటి ప్రాంతంలో అంతర్గత రోడ్లు నిర్మాణం నోచుకోక, త్రాగునీరు, విద్యుత్ వీధి దీపాలు లేక మేము ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు దీనికి తోడు అకాల వర్షాలు కారణంగా రోడ్లపై వర్షపు నీరు వలన విషపూరిత కీటకములు, పాములు చేరి కాలనీలోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు పిల్లలు పాఠశాలలకు వెళ్ళటానికి వృద్ధులు, వికలాంగులు నడవడానికి నరకయాతన అనుభవించాల్సి వస్తుంది ఉన్నారు. అనేక పర్యాయాలు అధికారుల కార్యాలయాలు చుట్టూ తిరిగి అర్జీలు ఇచ్చి సమస్యలు తెలుపుకున్నప్పటికీ పరిష్కారం కాలేదు కాబట్టి ఈరోజు లేఅవుట్ లోని ప్రజలందరూ ఐక్యమై మున్సిపల్ కమిషనర్ గారి కార్యాలయం ముట్టడించి మా నివాసాలకు వార్డు నెంబరు కేటాయించి ఇళ్ళకు డోర్ నెంబర్లు కేటాయించి రేషన్ షాపును ఏర్పాటు చేయవలసిందిగా కోరగా సానుకూలంగా స్పందించిన కమిషనర్ రేపటినుండి ఇల్లు కొలతలు వేసి డోర్ నెంబర్లు ఇస్తామని రోడ్లు సరి చేస్తామని వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్యాసింపేట లేఅవుట్ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాస్,నాని,లోకేష్, సురేష్,కార్తీక్,భాగ్యలక్ష్మి,సల్మా, లలిత కుమారి ప్రజలు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్యపరిరక్షణే స్వస్త్ నారి శష క్తి పరివార్ అభియాన్ ఉద్దేశం

బిట్రగుంట (శుభోదయం న్యూస్) :




స్వస్త్ నారీశషక్త్ పరివార్ లోభాగంగా కోవూరుపల్లిప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోశుక్రవారంనిర్విoచినఅరోగ్యశిభిరానికి ప్రముఖ కాన్పులు మరియు ప్రసూతి వైద్యులు డాక్టర్ నళినిపద్మ హాజరుఅయ్యారు.శిభిరంలో గర్భిణీ స్త్రీలు మరియు జనరల్ అవుట్ పేషంట్ 72 మందివైద్య సేవలు వినియోగించుకోవడం జరిగింది. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నిత్య ప్రశాంతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నజీమున్నిసా ,పిహెచ్ఎన్ పద్మావతి, ఐ.సి.డి.యస్.సిడిపీఒ సౌజన్య ,సూపర్ వైజర్ సుప్రజ వైద్యసిబ్బంది అంగన్వాడీ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఎస్.వి పాలెం గ్రామంలో కూడా స్వస్త్ నారి శష క్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రామ్ లో భాగంగా వైద్యశిబిరం నిర్వహించి54 మందికి వైద్య సేవలు అందించడం జరిగింది. పై కార్యక్రమంలో అన్నంగి.ఆదిశేషయ్య కాకి. తిరుపతి,పొగడం కొండారెడ్డి, పిట్టు బ్రహ్మయ్య, రాజు.నాగార్జున,రామలింగం .నాగరాజు,రాజు. శ్రీనివాసులు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, హెల్త్ సూపర్వైజర్ వసంత, ఐసిడియస్ సూపర్వైజర్ హైమవతి పంచాయితి పోదుపు, అంగన్వాడీ ఆశా కార్యకర్తలుగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. జరిగింది.

# బిట్రగుంటలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేయాలి

**అసెంబ్లీలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**

బిట్రగుంట, (శుభోదయం న్యూస్):




కావలి నియోజకవర్గంలోని బిట్రగుంటలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేస్తే రవాణా సౌకర్యాలు మెరుగవడంతో పాటు విపరీతమైన ఉపాధి అవకాశాలు సృష్టించ బడతాయని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం అసెంబ్లీలో పేర్కొన్నారు. లాజిస్టిక్స్ రంగంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు సభాపతికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా రోడ్డు, రైలు, వాయు, సముద్ర మార్గాల అనుసంధానంతో లాజిస్టిక్ హబ్‌లకు ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. మన రాష్ట్రం వనరులకు కొదవలేని స్థితిలో ఉందన్నారు. విజనరీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు. ఇలాంటి సమయంలో మా కావలి నియోజకవర్గంలోని బిట్రగుంటలో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు అత్యవసరం అని చెప్పారు. కృష్ణపట్నం పోర్టు ఇప్పటికే రాష్ట్రానికి గుర్తింపు తెచ్చుకుందని, త్వరలో రామాయపట్నం పోర్టు కూడా ప్రారంభమవుతోందని గుర్తుచేశారు. దామవరం సమీపంలో ఎయిర్‌పోర్ట్, జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ ఏర్పడుతున్నాయని వివరించారు. బిట్రగుంటలో 925 ఎకరాల రైల్వే భూమి ప్రస్తుతం ఖాళీగా ఉందని, అక్కడ మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేస్తే కంటైనర్ డిపోలు, గోదాములు, ప్యాకింగ్ సెంటర్లు, బ్రేకింగ్ యార్డులు అభివృద్ధి చేయవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. రామాయపట్నం పోర్టు కేవలం 28 కి.మీ., కృష్ణపట్నం పోర్టు 53 కి.మీ. దూరంలో ఉండటాన్ని ఆయన గుర్తు చేశారు. నేషనల్ హైవే కేవలం అర కిలోమీటరులోనే ఉండటంతో రవాణా సౌకర్యాలు విస్తరించనున్నాయని చెప్పారు. లాజిస్టిక్ పార్క్ ద్వారా రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు సరుకులు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు త్వరగా చేరతాయని అన్నారు. జీడీపీ ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. చెన్నై, బెంగళూరు, సింగపూర్‌లలో లాజిస్టిక్ హబ్‌ల వల్ల వేలాది ఉద్యోగాలు సృష్టించబడ్డాయని, అలాంటి అవకాశాలు నెల్లూరు జిల్లాలో కూడా కలుగుతాయని ఉదాహరణగా చెప్పారు. కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాల తో పాటు మొత్తం నెల్లూరు మెట్ట ప్రాంత ప్రజలకు ఉపయోగపడేలా బిట్రగుంటలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం



**జయశంకర్ భూపాలపల్లి :** పేదవారి సొంతింటి కల నెరవేర్చ డమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు రాష్ట్ర, ఐటి పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్స్ లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, మహిళ శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణమాసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి వారు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. అనంతరంఅర్హులైన 300 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బాలింతల కు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడం లక్ష్యంగా పోషణ మాసం కార్యక్రమ చేపట్టడం జరిగిందన్నారు.మరొకటి పేద వాడి సొంతింటి కల నెరవేర్చడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకుకు వచ్చి అర్హులైన లబ్ధిదారులకు నేడు మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందన్నారు.ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, అట్టి జాబితా ను గెజిటెడ్ అధికారులతో విచారణ నిర్వహించి నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. నియోజక వర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ళు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతి సంవత్సరం 3500 ఇళ్ళు మంజూరు చేసి నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో ఇల్లు నిర్మాణం చేపట్టని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందించే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఒక్క ఇల్లు అందించలేదని తెలిపారు. మంజూరు అయిన ఇళ్లకు 5 లక్షలతో నిర్మాణము జరుగుతుందని, 4 విడతలుగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రతి సోమ వారం లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు రాకుండా మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు.400 నుండి 599 ఎస్ ఎఫ్ టీ వరకు ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. అంతకు మించి సైజు పెరిగితే బిల్లులు విడుదల కావని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే సిమెంట్ కూడా తక్కువ దరకు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు 20వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. రైతు ఋణ మాఫీ, విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు నేడు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.ఒక ఇల్లు నిర్మిస్తే ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వాళ్లుగా నిలిచిపోటామని తెలిపారు. పేదోళ్లకు ఇబ్బందులు కలిగించే పనులు చేయొద్దని మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి వచ్చారు సేవలు చేయాలని ప్రజలను మన్ననలు పొందాలని తెలిపారు. నిర్మాణంలో జాప్యం లేకుండా ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఇల్లు నిర్మాణం ఆగిపోతే ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారుల వేతనాల నుంచి కోత విధిస్తా నని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వ అధికారులు గానీ ఇతరులు ఎవరైనా లబ్ధిదారులను డబ్బులు అడిగితే పోలీస్ కేసు నమోదు చేయాలని సూచిం చారు. మీ ఆశలను నెరవేర్చాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిర ఇల్లు మంజూరు చేసిందని మంజూరైన ప్రతి లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలని సూచించారు. ర ఇల్లు నిర్మాణంతో సంతోషంగా ఉండాలని, మనం మనం గుర్తుకు రావాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. గెజిటెడ్ అధికారులతో విచారణ జరిపి పారదర్శకంగా అర్హులను ఎంపిక చేశామని తెలిపారు. ఏ. ఐ ద్వారా కూడా విచారణ చేపట్టామని తెలిపారు. లబ్ధిదారులు ఫోటో దిగిన చోట మాత్రమే ఇళ్లు నిర్మాణం చేపట్టాలని,4 విడతలుగా లబ్ధిదారులకు డబ్బు జమ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు త్వరిత గతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు.అనంతరం చిన్నారుల కు అక్షరాభ్యాసం, గర్భిణీ లకు సీమంతం, కళ్యాణ్ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లోట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుమల సమ్మయ్య, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, మహిళా, శిశు సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేతా, సీడీపీఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.



# అనగనగా ఒక రాజు.. నవ్వులు తెప్పిస్తోన్న నవీన్, మీనాక్షి!


జాతిరత్నాలు ఫేమ్ నవీన్ పోలిశెట్టి తాజాగా నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు ఈ చిత్రంలో గుంటూరు కారం బ్యూటీ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి బాక్సాఫీస్ బరిలో నిలిచింది. ఈ మూవీకి మారి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే టీజర్ రిలీజ్ చేయగా.. సినీ ప్రియులను తెగ నవ్వించేసింది. ఇంకా ఈ మూవీ రిలీజ్‌కు దాదాపు మూడు నెలలకు పైగానే సమయం ఉంది. అయినప్పటికీ మేకర్స్ ముందుగానే ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే సంక్రాంతి ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో హీరో, హీరోయిన్లు నవీన్ పోలిశెట్టి, మీనాక్షి చౌదరి చాలా సరదాగా నవ్వులు పండించారు. సినిమా ప్రమోషన్‌లో 24 క్యారెట్స్ గోల్డ్ అంటూ ఫన్నీగా ప్రోమోలో మెప్పించారు. ఇంకెందుకు ఆలస్యం ఈ ప్రోమోను చూసి ఎంజాయ్ చేయండి. కాగా.. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీకి మిక్కీ జె మేయర్ సంగీతమందిస్తున్నారు.

# అందాలతో కవ్విస్తోన్న కావ్య శ్రీ



బిగ్‌బాస్ సీజన్ 9 ఇప్పుడు మూడో వారం నడుస్తుంది. మొత్తం 15 మంది కంటెస్టెంట్స్ హౌస్ లోకి వెళ్లగా.. ఇప్పుడు 13 మంది ఉన్నారు. ఇక నిన్నటి ఎపిసోడ్ లో కామనర్ దివ్య నికితా హౌస్ లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. త్వరలోనే మరో సెలబ్రెటీ వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు సమాచారం. బిగ్‌బాస్ సీజన్ 9 మూడో వారం ఎలిమినేషన్ సమయం దగ్గర పడింది. ఇప్పటికే మనీష్, శ్రష్టి వర్మ ఎలిమినేట్ కాగా.. ఇప్పుడు మరొకరు హౌస్ నుంచి బయటకు రానున్నారు. మరోవైపు వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ స్టార్ట్ చేశారు. ఇప్పటికే కామనర్ దివ్య నికితా హౌస్ లోకి అడుగుపెట్టింది. ఇక త్వరలోనే సీరియల్ బ్యూటీ కావ్య శ్రీ హౌస్ లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఆమెతోపాటు మరో నలుగురు సైతం ఎంట్రీ ఇవ్వనున్నట్లు టాక్. అయితే ఇప్పటికే కావ్య శ్రీ పేరు కన్ఫార్మ్ అయినట్లు తెలుస్తోంది. బుల్లితెర ప్రేక్షకులకు కావ్య గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తెలుగు జనాలకు ఇష్టమైన హీరోయిన్ ఈ అమ్మడు. గోరింటాకు, చిన్ని సహా పలు సీరియల్స్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది కావ్య. అలాగే బిగ్ బాస్ సీజన్ 8 సమయంలోనూ ఈ అమ్మడు పేరు మారుమోగింది. సీజన్ 8 విన్నర్ నిఖిల్, కావ్య ఒకప్పుడు ప్రేమలో ఉన్నారు. కానీ కొన్నాళ్లకే వాళ్లిద్దరు విడిపోయారు. దీంతో సీజన్ 8 సమయంలో నిఖిల్ చేసిన కామెంట్స్..కారణంగా కావ్య పేరు తెగ వినిపించింది. ఇక ఇప్పుడు సీజన్ 9లోకి ఈ అమ్మడు వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే మొదట్లో బిగ్ బాస్ లోకి రావడానికి ఒప్పుకొని కావ్య.. తర్వాత గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. దీంతో ఇప్పుడు ఆమె ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి.

## గోట్ ఫైట్ నేపథ్యంలో 'జాకీ'



భారతీయ సినిమాలో తొలిసారిగా మట్టి రేసింగ్ నేపథ్యంలో రూపొందిన 'మడ్డీ' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. అదే విజయోత్సాహంతో మరింత ఆసక్తికరమైన కథాంశంతో, ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచడానికి డా.ప్రగభల్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'జాకీ'. పీకే7 స్టూడియోస్ సమర్పణలో డైరెక్టర్ డా॥ ప్రగభల్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల అయింది. 'వినుత్నమైన కథతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో గోట్స్ ఫైట్ ఆసక్తికరంగా ఉంటాయి. ముఖ్యంగా మధుర్కెలో సాంప్ర దాయంగా కొనసాగుతున్న ఈ గోట్ ఫైట్ చుట్టూ అల్లుకున్న కథతో దీన్ని తెరకెక్కించాం. కేవలం ఫైట్స్ మాత్రమే కాదు అద్భుతమైన భావోద్వేగాలతో ప్రేక్షకులను కట్టిపడేసేలా ఈ సినిమా ఉంటుంది. రియల్ లొకేషన్స్‌లో చిత్రీకరించడమే కాకుండా 2022 నుంచి అక్కడి సాంస్కృతి సాంప్రదాయాలను అర్థం చేసుకోవడానికి అదే ప్రాంతంలో ఉన్నాను. సహజ సిద్ధంగా చిత్రీకరించేందుకు అక్కడి ప్రజలతో మమేకమై, ప్రతీదీ తెలుసుకొని జాగ్రత్తగా షూట్ చేశాం' అని దర్శకుడు ప్రగభల్ చెప్పారు.

# అధికార మదం తలకెక్కిన బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- అఖిల భారత చిరంజీవి యువత**





అసెంబ్లీ వేదికగా మెగాస్టార్ చిరంజీవిని ఉద్దేశించి వ్యంగంగా మాట్లాడిన నందమూరి బాలకృష్ణ వెంటనే చిరంజీవికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అఖిల భారత చిరంజీవి యువత తెలిపింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు ఒక లేఖను విడుదల చేశారు. అసెంబ్లీ సాక్షిగా మెగాస్టార్ శ్రీ చిరంజీవి గారిని ఉద్దేశించి వ్యంగంగా మాట్లాడిన నందమూరి బాలకృష్ణ గారు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. తనను తాను అతీత శక్తిగా భావించుకుంటూ నందమూరి బాలకృష్ణ గారు మెగా కుటుంబంపై గతంలో కూడా అనేక సార్లు అవమానకరంగా మాట్లాడటం జరిగింది. వివాదాలకు దూరంగా ఉండే మా చిరంజీవి గారు ఎప్పుడూ వాటిపై స్పందించలేదు. అభిమానులుగా మేము కూడా ఆయన మనసెరిగి సంయమనం పాటించాము. బాలకృష్ణ గారి కుటుంబం తీవ్ర వేధింపులకు గురై, జైలు పాలైనప్పుడు అండగా నిలుచుందీ%ౌ% ఆయన కుటుంబం అధికారంలోకి రావడానికి అహర్నిశలూ కృషి చేసింది మెగా కుటుంబమే అన్న విజ్ఞత మరిచి, అధికార మదం తలకెక్కించుకున్న బాలకృష్ణ గారు నేడు చట్టసభల్లో సైతం చిరంజీవి గారి ప్రతిష్టను దిగజార్చేవిధంగా మాట్లాడేందుకు తెగించారు. ఈ వ్యాఖ్యలు మా దైవం చిరంజీవి గారిని సైతం బాధించాయని ఆయన ప్రతిస్పందన ద్వారా అర్ధమవుతోంది. మెగా కుటుంబం అండగా నిలవకపోయుంటే మీ పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో ఒక్కసారి ఊహించుకుంటే మంచిదని హితవు పలుకుతున్నాం. మరోసారి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే మెగా అభిమానుల తీవ్ర ఆగ్రహాన్ని చవిచూడాల్సిన పరిస్థితి నెలకొంటుందని విన్నవిస్తున్నాం. చిరంజీవి అభిమానులుగా మేము సైతం బాలకృష్ణ వైఖరిని, వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. వెంటనే బాలకృష్ణ గారు స్పందించి, బహిరంగ క్షమాపణలు తెలపాలని డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల బాలకృష్ణ గారు ప్రజాక్షేత్రం తీవ్ర నిరసనలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నాం. అంటూ అఖిల భారత చిరంజీవి యువత తెలిపింది.




# అఫీషియల్.. 'ఓజీ' మొదటి రోజు కలెక్షన్లు ఎంతంటే.!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా చిత్రం 'ఓజీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా మొదటిరోజు కలెక్షన్స్‌ని చిత్రబృందం సోషల్ మీడియాలో ప్రకటించింది. ఈ చిత్రం మొదటిరోజు రూ.154 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో మొదటిసారి పవన్ కళ్యాణ్ డే1లో రూ.100 కోట్లు కలెక్షన్లు సాధించిన హీరోగా రికార్డులకెక్కాడు. సుజిత్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మించాడు. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటించగా, హీరోయిన్‌గా ప్రియాంక అరుల్ మోహన్ పవన్ సరసన కథానాయికగా నటించింది. అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శుభలేఖ సుధాకర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రల్లో మెరిశారు.



# రూ.100కోట్ల వసూళ్లు.. నేడు ఓటీటీలో స్ట్రీమింగ్

మాలీవుడ్ ఇండస్ట్రీ రికార్డ్ ను తన పేరుతో రాసుకున్న మోహన్ లాల్ ఇటీవల తుడరమ్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ఆ సినిమా రిలీజ్ అయిన కొద్దీ రోజుల గ్యాప్ లోనే హృదయపూర్వం అనే మరో ఫ్యామిలీ ఓరియెంటెట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఓనమ్ కానుకగా హృదయ పూర్వం వరల్డ్ వైడ్ గ రిలీజ్ అయింది. ఎంపురాన్, తుడారమ్ తో డబుల్ హండ్రెడ్ క్రోర్ చిత్రాలను దింపిన లాలట్టన్.. హృదయపూర్వం హ్యాట్రిక్ హిట్ అందుకున్నాడు. ఓనం రోజు అనేక సినిమాలు రిలీజ్ అయిన కూడా హృదయపూర్వం సూపర్ హిట్ టాక్ తో రూ. 100 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి బ్లాక్ బస్టర్ గా నిలిచింది. కాగా ఇప్పుడు ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్ కు వచ్చేసింది. ఓటీటీలో మలయాళ సినిమాలకు ఉండే క్రేజ్ వేరు. అందుకే వీకెండ్ వస్తుందంటే.. మాలీవుడ్ మూవీస్ కోసం ఈగర్లీ వెయిట్ చేస్తుంటారు. ఎవ్రీ ఫ్రైడేలాగా ఈ వీకెండ్ కూడా మలయాళ స్టార్ మోహన్ లాల్ నటించిన హృదయ పూర్వం డిజిటల్ స్ట్రీమింగ్ కు వచ్చింది. రిలీజ్ కు ఈ ముందే ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్ స్టార్ కొనుగోలు చేసింది. థియేటర్ సూపర్ హిట్ అయిన ఈ సినిమా ఆగస్టు 28న రిలీజ్ కాగా నాలుగు వారల అనంతరం సెప్టెంబర్ 26 అనగా ఈ రోజు నుండి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కాబోతుంది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ్. కన్నడ, హిందీ వంటి పాన్ ఇండియా భాషల్లో హృదయపూర్వంను స్ట్రీమింగ్ చేస్తోంది హాట్ స్టార్.